ఆంధ్రభూమి వివిధ వార్తా సంచిక

ఆదివారం 6-2-1966

రొమేరోలా : ఒక సంస్మరణ

—ఆర్. ఎస్. శర్మ

ప్రతిభవేరు, హృదయవైశాల్యంవేరు. ఎంతటి ప్రతిభాశాలికైనా హృదయవైశాల్యం లేకపోతే అతనిబుద్ధి పెడత్రోవల పట్టడం తప్పదు. ఎంత హృదయవైశాల్యం, లోకజ్ఞానకలవారికైనా ప్రతిభ లేకుంటే వారు ప్రపంచానికి వెలుగుబాటలు చూపడానికి అశక్తులుగానే తప్పదు. ఒకే వ్యక్తిలో ఈ రెండు గుణాలు పడుగుపేకలుగా వుండటం చాలా అరుదైన విషయమే. వారు అమూల్యంకూడ వీటితోపాటు మనం నమ్మిన సిద్ధాంతాలపోసంపట్టి పర్యవసాలకైనా సిద్ధపడగల తెగువకూడా వుండటం ఇంగువానికి కాని అబ్బడంవంటిదే. ఈ త్రివేణీ సంగమంలాగా కొద్దిమందిలో మాత్రం కనబడుతుంది. టాల్‌స్టాయి — గాంధీ మొదలైన మహనీయుల్లో ఈ మూడు లక్షణాలు వుండటంవల్లనే వారు చరిత్రలో శాశ్వతస్థానం ఆక్రమించుకొన్నారు. ఆదే కోవకు చెందిన మహనీయుడు రొమేరోలా. అందువల్లనే ఆయన రెండు దశాబ్దముల క్రిందటే మరణించినా నూవలలోకం మరువక అనుక్షణము జ్ఞానకముంచుకొని కృతజ్ఞతతో ఆయన శతజయంతి జరుపుకొంటున్నది.

రొమేరోలా 1866 సం. జనవరి 29 వ తేదీ ఫ్రాంసుదేశంలో నెవెర్ పట్టణ క్లెమెన్సీ అనుచోట జన్మించారు. ఆయన తండ్రి విప్లవ కరమైన రివల్లి కనే భావములు గలవ్యక్తి. తల్లి బహు సున్నితమైన కేథలిక్ మతస్థురాలు. కుటుంబానకు చెన్నతనంలోనే గానకళా ప్రతిభ మానక కల్గించిన గానకళా ప్రవీణ ప్రతిభ్యమైన ఉన్నతశాస్త్రజ్ఞ. విద్యాలయంలో చేరి ప్రతిభగల విద్యార్థిగా పేరొందినాడు. దరిమిలా ఉన్నతశ్రేణి పట్టభద్ర పరీక్షకొరకు రోంపట్టణము వెళ్ళుట తటస్థించి అచ్చట ఆయనకు కొందరితల్లి యగు చెప్పుకొనిన మాతృదేవి ఆయను ప్రతిభాశాలినితో పరిచయము ఆయనకు నూతన దృక్పథ మేర్పడటానికి కారణమైనది. పిమ్మట ఆయన తాను చదివిన ఉన్నత పాఠశాల విద్యాలయంలోనూ, సార్బోన్ విశ్వవిద్యాలయంలోనూ అధ్యాపక వృత్తి నిర్వహించారు. తమయన రచనావ్యాసంగం కూడ దినదినవాలివృద్ధి గాంచసాగింది. పిమ్మటబూయిస్ మొదలగు తొలి రచనలతో ప్రారంభించిన రోలా జీన్‌క్రిస్టిఫ్ వంటి ఉత్కృష్ట కళాఖండాన్ని రచించి 1915లో నోబెల్ బహుమానం గెల్చుకొన్నారు. అయితే సాహిత్యరీత్యా ఆయనస్థాయి పెరుగుతున్నా తొలి ప్రపంచ యుద్ధకాలంలో ఆయన ప్రకటించిన యుద్ధ వ్యతిరేక కా భావాలవల్ల ఫ్రాంసులో అనే మందికి అయిష్టుడు కావడం తటస్థించింది యుద్ధానంతరము ఆ ధ్యానకు సామ్యవాదంపై గురి యేర్పడినది యూరపుఖండమును పతనమునుండి కాపాడగల పరమౌషధము దియేనను నిశ్చయమునకు వచ్చినాడు. 1935లో రష్యా సందర్శించి అచట నెలకొనిన మారిన వ్యవస్థను ప్రశంసించారు. రెండవ ప్రపంచయుద్ధం కాలంలో ఆయన ఫ్రాన్సులోనే వున్నారు తన ఆశయాల కొరకు తన జీవిత కాలము తటా అంకుగొంకులు లేక కృషి చేస్తూనే వున్నారు. 1944 సంవత్సరం డిశంబరు 20వ తేదీని ఫ్రాంసుదేశంలో విల్లే అనే చోట ఈ మహావ్యక్తి కన్నుమూసారు. ఈయన మరణవార్త విని యావత్తు నాగరిక ప్రపంచం దుఃఖించింది ముఖ్యంగా తన ఆప్తమిత్రుని కోల్పోయిన భారతావనికి ఈ వార్త విషాదకరమైనది. కాని అస్వతంత్ర భారతావని ఏమి చేయగలదు? లండన్, మ్యాంచెస్టర్ లండనులోని భారతీయ పత్రికా రచయితల సంఘం మొదలగు సంస్థలు తమ శ్రద్ధాంజలిని ప్రకటించారు. అప్పుడు లండన్‌లోనున్న వి. కె. కృష్ణ మీనన్ లండన్‌లోని భారతీయుల తరపున, కారాగారములోనున్న నెహ్రూ, పత్రికలు తరపున ఫ్రెంచి రాయబారికి తమ సంతాప సందేశం పంపారు. 1945 డిశంబరులో ఆయన పోయిన ఒక సంవత్సరం పిమ్మట ఆయన భార్య సోదరి అంతర్జాతీయ మైత్రి పెంపొందించడానికి ఆ మహావ్యక్తికి సంబంధించిన పత్రాలు మొదలగువాటిని భద్రపర్చడానికి పారిస్ విశ్వవిద్యాలయ అనుబంధంగా రొమేరోలా పీస్ సెంటర్ స్థాపనకు రొమేరోలా మిత్రమండలి ఒక దానిని స్థాపించారు.

సాహిత్య కృషి

రొమేరోలా సాహిత్య కృషి బహుముఖమైనది. ఆయన రచనలు నాటకాలు జీవిత చరిత్రలు సమస్యలు గ్రంథాలు కళావిషయక రచనలు మొదలైన గ్రంథాలు వ్రాశారు. ఆటు కళ్ళ సాహిత్యంలోనూ ఆటు తమ ప్రముఖ్య ఆశయ సాధనకు మానవ విమోచన పరిధానసాహిత్యంలోనూ ఆయన సాహిత్యకృషి సాగింది. ఆయన లేఖని స్వాతంత్ర్యం స్వేచ్ఛ సమైక్యభావం మొదలైన ఉన్నతాశయాల పెంపుదలకు వినియోగింపబడినది ఈయన రచనల్లో సహజంగా వినోదం కన్న విజ్ఞానమే యెక్కువ. అందువల్లనే డేమోనాటకకర్తగా ఈయనకు రావలసినంత పేరు రాలేదు లోగడ పేర్కొనినట్టు ఆయన నోబెలు బహుమానం లాంటి ఉన్నత గౌరవం అందుకొన్నా ఆయనను నిరసించే వారు లేకపోలేదు ఆయనకు భావకుడుగానే ప్రాముఖ్యత వుందిగాని రచయితగా ప్రాముఖ్యత లేదనేవారు కూడా లేకపోలేదు తొలి ప్రపంచయుద్ధ కాలంలో ఆయన ప్రదర్శించిన యుద్ధ విముఖతవల్ల "యెలెదిబేటిలే" అనే గ్రంథం నిషేధానికి గురికావడం, ఒకవాడు ఆయన అడుగులకు మడుగులో తిన్నవారే ఆయనను సామాన్యాతి సామాన్యంగా పరిగణించడం ఆయన దేశమును వదలవలసి రావడం జరిగాయి ఆయనను కేవలం వృథా కలలుగనే ఆదర్శవాదిగా పరిగణించే వారు కూడా వున్నారు.

ఆయన రచనల్లో తిలమానిక మనదగినది జీన్‌క్రిస్టిఫ్ అనే నవల అది పద్దేండ్లు పది సంపుటాలుగా వ్రాయబడి నోబెల్ బహుమానంపొందిన దెయ్యి వుటల అమూల్య గ్రంథం రాసిలోనూ గుణంలోనూ కూడా ఇది ఆయన కీర్తిని చిరస్థాయిచేసింది అనేక భాషల్లో కనువదింపబడింది మీతోవెన్ జీవితాన్ని ఆధారంగాచేసుకొని వ్రాయబడిన ఈ నవలలో ఆయన సందేశం కళపై ఈయన శాలు ప్రతిబింబిస్తాయి విశ్వసాహిత్యంలో శాశ్వత స్థానంగల ఈ గ్రంథరాజంలో ఆనాటి ఫ్రెంచి సంస్కృతి పతనం ప్రతిబింబిస్తూంది ఇందులో వాయకుడుకూడా రొమేలాలాగే ఉన్నతశ్రేణి యగు జీవిత పవిత్రత గల్గినవాడై ఆయనలాగే సంఘంలోని బూటకత్వంతో పోరాడవలసి వస్తుంది

నవలాకారుడుగానే గాక జీవిత చరిత్రకారుడుగా గూడా ఈయన ఖ్యాతినొందినాడు చరిత్రలోని సమకాలిక జీవితంలోని త్యాగమూర్తులా మహనీయుల జీవిత గాథల చిత్రించి సంఘంలో లోపించిన ఉజ్వలాశయాలను ప్రజలోదించే నిమిత్తం ఆయన మైకేల్ యాంగెలో. టాల్‌స్టాయ్ హెండల్. వివేకానందుడు రామకృష్ణ పరమహంసా మీతోవెన్ గాంధీజీ మొదలగు వారి జీవిత చరిత్రలు వ్రాసినాడు. ఆయన ఆశయం మానవుడెన్ని బాధలు పడినా మానవుడుగానే బ్రతకాలనేది. అందులకు నిష్కళంక శీలము. ఉన్నతాశయ సంపద. ఆశయ సిద్ధికై కష్టనిష్టురములకు గురికాగల సంసిద్ధత ఉన్న వ్యక్తుల జీవిత చిత్రణ దోహద విరమను భావముగల రొమారోలాకు చారిత్రాత్మి మొదలగు వ్యక్తులలో కొన్నిలోపములు గోచరించి వారి జీవిత చరిత్రలు వ్రాయ ఉద్దేశము విరమించుకొన్నారు. చారిత్రికమైన నిర్భయం లుండవన్న ఉద్దేశంతో తన ఆశయ స్థాయికి వచ్చు కల్పిత నాయకులుగల నవలా రచన వంకకు తన దృష్టిని మరల్చినాడు. వ్రాసినంతవరకు ఆయన కలము నుండి వెలువడిన జీవిత చరిత్రలు రసగుళికలు. ఈయన థీతోవెన్ పై వ్రాసిన గ్రంథము ఆనాటి ఫ్రెంచి సాహిత్యంపై యెంతో ప్రభావము కనపర్చినది ఈయన 1924లో గాంధీ మహాత్ముని జీవిత చరిత్ర వ్రాయు సరికి మహాత్ముని స్వీయ చరిత్ర రాలేదు. ఆయన ఎంతో శ్రమపడి వ్రాసిన ఈ గ్రంథము పాశ్చాత్య దేశములలో మహాత్ముని ఖ్యాతి నినుమడింపజేసింది. అది చదివియే మిస్ స్లేడ్ అను నా పెగాంధీ మహాత్ముని గూర్చి తెల్సుకొని మీరా బెన్ పేరిట ఆయన ప్రధాన శిష్యురాలైనది.

అంతర్జాతీయ దృక్పథం

రొమేరోలా జీవితంలోనూ రచనల్లోనూ ప్రధానంగా మనకు గోచరించు విషయాలు రెండు అందు మొదటిది జాతి మత భేదముల కతీతమైన అంతర్జాతీయ దృక్పథం రష్యను దేశస్థుడైన టాల్‌స్టాయ్, జర్మన్ దేశస్థుడు థీతోవెన్. ఆంగ్లేయుడు షేక్స్‌పియర్ స్విడేశస్థులు విక్టర్ హ్యూగో అనే ప్రభావితులైన రొమెరోలా విశ్వసంస్కృతి సంగ్రహ రూపము. పరస్పరాచారాలన్నియు సంకుచిత జాతీయతా మానములు వదలి అన్నతమ్ములవలె జీవించుట ఆయన ఆశయము. జాతీయ సాహిత్యములు దోహదం తగినవని ఇష్టమైన సాహిత్యము అంతర్జాతీయముగా రూపొందవలెనని పూనినాడు. కళాకారులు, శాస్త్రజ్ఞులు, మేధావులు తమ ప్రముఖ్య ఆశయ సాధనకు మానవతకు ద్రోహము చేయరాదని హెచ్చరించినాడు. 1916లో రవీంద్రుడు జపాన్‌లో జాతీయతపై చేసిన ప్రసంగములు ఈ మహనీయుని అమితముగా ఆకర్షించినవి. వాటిని ఫ్రెంచిభాషలోనికనువదించినాడు. ఈ ప్రతిభాశాలుర్దిరిమధ్య నిన్ని హితమైత్రి నెలకొనినది. కాగోరుమహాకవికి వ్రాసిన లేఖ ఒకదానిలో తన శక్తిని యుద్ధముల కొరకు దుర్వినియోగముచేసిన యూరపుఖండము తన్ను తాను కాపాడుకొనజాలదనియు ప్రకటించి గాంధిధాగూర్లుదృష్టించిన భారతావని విశ్వమునకు వెలుగు ప్రసాదింపగలదనియు ఆశించినాడు క్రమముగా యుద్ధముయెడల అహింస యెడల ఈయన దృఢధృఢంలో కొద్దిమార్పులు వచ్చినవి. కొన్ని పరిస్థితులలో యుద్ధం తంతవ్యమేనని భావించినందులకు పూర్వ సహచరులకు అయనపై కోపమువచ్చినది విశ్వశాంతిపట్టఅయనప్రగాఢవాంఛ అంతర్జాతీయత యెడల ఆయన తివ్రాశాంక చివరకు అక్షేనిలచాయి. తొలి ప్రపంచ యుద్ధమునుండి యెట్టి గుణపాఠము నేర్చుకొనక రెండు దశాబ్దాలంతలోనే ప్రపంచము తిరిగి మరొక మహాయుద్ధమునకు గురియగుట చివరిదశలో ఈమహోవ్యక్తికి తీవ్ర ఆవేదన కల్గించియుండును

కళావేత్త

ఆయనకభిమాన పాత్రమైన మరొక విషయం కళ. అతడు రాజ్యాధ్యక్షమునకు ముందే గానకళా ప్రవేశమునకు నోచుకొన్న ఈయన కళాభిమానము దినదినాభివృద్ధిపొంది ఆయనజీవితాన్ని ప్రభావితంచేసిన విషయాలలో ఒకటియైనది. సర్బోన్ విశ్వవిద్యాలయాధ్యాపకుడుగా గానకళాచరిత్రకు పాఠ్య ప్రణాళికలో స్థానమిప్పించినఘనత ఈయనది. కళారంగములోకూడ యితరరంగములలో వలెనే ఈయన బహుస్వతంత్రుడు. టాల్‌స్టాయ్-తనగురువు-కళపై వెల్లడించిన అభిప్రాయములతో కూడా పూర్తిగా ఏకీభవింపలేదు. గాంధీజీ ఆయనను సందర్శించినప్పుడు ఆయనకు మామూలు అతిథిమర్యాదలు చేయుటతో తృప్తిపడక అప్పట్లోనే యుడికూడా బీతోవెన్ సంగీతము వినిపించెను. నిజమైనకళ జీవితాన్ని చైతన్యం చెస్తుందని సత్యం స్వేచ్ఛా జీవితం అనే విధానానికి మూలస్థంభాలని కళా ప్రయోజనం పార్శ్వకం కావాలంటే కళాకారులు ప్రజలనే నడపవలె కళపేరిట లౌకికాలు సంగీత సాహిత్య చిత్రలేఖనాలు ప్రజల కివ్వడంతో తృప్తిపడక ప్రజలకు మంచి అభిరుచులు కల్గించాలని అతని ఆవేదన. ఆయనదృష్టిలో కళకన్నా కూడముఖ్యం సత్యం. భారతీయ సంగీతంపై ఆయనకు అపార గౌరవాదరణలున్నాయి. కావునే భారతీయ సంగీతంలో గాయకుడు యూరోపియన్ సంగీతంలోవలె కేవలం వ్యాఖ్యాతకాదు; అతడు సృష్టికర్త అని వ్యాఖ్యానించినాడు.

రొమారోలా—భారతదేశం

రొమారోలాను భారతదేశము ప్రత్యేక గౌరవప్రపత్తులతో జ్ఞాపకముంచుకొనుటకు నిర్దిష్టకారణమున్నది. ఆయన భారతదేశ శ్రేయోభిలాషి. భారత స్వాతంత్ర్యోద్యమమును మనసారా సమర్థించిన విశాలహృదయుడు భారతీయ సంస్కృతి యెడల అపార గౌరవాదరణలు గలవాడు. భారతీయ నాయకులకు సన్నిహిత మిత్రుడు. వారితోజరిపిన సంభాషణలను భారతదేశముపై తనకుకల్గిన భావములను పొందుపర్చుచు ఒకదినచర్య పుస్తకం కూడా వ్రాసాడు. భారతదేశ మిత్రులలో అంద్రూస్ బి సెంట్ మున్న గు

(మిగతా 5వ పేజీలో)

చిత్రమయ గాథ

అరణ్యంలో మాదవి

—మండవ శ్రీనివాసరావు

ఈకథ మీరు నమ్మినా-నమ్మకుపోనా ఇది నిజంగా జరిగిన కథేనని మీకు నమ్మకం గల్గించేలా చెప్పదల్చాను. నేను చెప్పదల్చుకున్నది మీరు అసాంతం విన కల్గితే ఆతర్వాతే మీరే అంటారు-ఒక వేళ నిజమైన కథే కావచ్చునేమోనని. కానీ ఇలాంటి సంఘటన జరిగిందా? -అని నాకూ ఒకసందర్భంలో అనుమానం కల్గిందికూడా

హైదరాబాద్ నమీపంలో ఒక గ్రామంలో నాకు దూరపుబంధువైన పోలీస్ ఆఫీసర్ ఒకాయన ఉంటూ ఉండేవాడు. చాలాకాలానికి ఒకసారి నేను ఆ ఊరు వెళ్ళటం తటస్థించింది. ఆ ఊళ్ళోఉన్న మిగతాస్నేహితులూ, బంధువులతోపాటు ఆయన ఇంటికికూడా వెళ్ళాను. అక్కడి ఒకమూలన పడేసి వున్న చిన్న కాగితాలకట్ట నాకంటబడింది అది చాలా కాలంనాటి పాత కాయితాలదస్త్రం లాగ కనబడింది కానీ అకాగితాల కాలుకు వ్యక్తియైన మా పోలీస్ ఆఫీసర్‌గారు. అప్పటికే గతించారు. వారికాలుకు కుమారులు మనమళ్లు మాత్రంఉన్నారు. అందువలన నేను ఈ కాగితాల కాలుకు గాఢాసంపత్తియధార్థమా? అనత్యమా-అని విచారించేందుకు వీలుపడలేదు. అది నిజంగాని, అబద్ధంగాని మనం కథగా నైనా చెప్పుకోవటానికి పనికి రాదా అనే ఉద్దేశ్యంతో దిన్ని భద్రంగా మంచి కాగితాలమీదకు మారుస్తున్నాను. ఈ నా ప్రయత్నంలో వెయ్యి లో ఒక్కర్ని అయినా సంతోష పెట్టగల్గితే నా శ్రమ ఫలించినట్లే కాగలదు. ఇదొక రహస్యమైన ప్రేమైకగాథ. ఇందు అనేక ఘటనా, ఘటనైన నన్ని వేళాలు చిందులు త్రొక్కినయ్

కథ మొదలు పెట్టపోతున్నాను కొంచెం శ్రద్ధగా ఉండాల్సిందిగా కోర్తున్నాను. మీరు ఏమాత్రం పరధ్యానంగా ఉన్నా వప్పుల్లో, చెప్పల్లో కాళ్ళేసినట్లే!...

కథ ఒక హాస్యభరితయోగం మోపబడిన అభాగ్యుడి కాలుకు.

న్యాయస్థానంలో అతన్ని అడిగారు— నీవు ఈ విషయంలో చెప్పదలచుకున్నది ఏమైనా ఉన్నదా? ఉంటే నివర్గంగా చెప్పుకోవచ్చునంటూ— అతను చెప్పిందే ఈ గ్రంథం అంతా.

"గౌరవనీయులైన ధర్మాధికారులు మీరు నేను చెప్పేది నమ్మండి. నేను నిరపరాధి నిందితుణ్ణి నేను నిర్దోషిని ఒక్కమాటకూడ మీతో అబద్ధం చెప్పను. అసలు జరిగిన సంగతి జరిగినట్టుగా భగవంతుని ముందు ప్రమాణంచేసి చెప్తాను ఒక్కమాటకూడ కల్పించి చెప్పటంగాని అబద్ధంగాని చెప్పదల్చుకోలేదు నేను. అసలు ఈ హత్యాన్ పరిణామ సంఘటన ఎట్లా జరిగిందో మీకు వివరంగా చెప్పదల్చాను. వాకంతా తెల్సు, ఏమంటే! నా నేత్రానికి సంబంధించిన సాక్షులు, రుజువులు ప్రత్యక్ష సాక్షులు మొదలైన వారంతా ఇక్కడే ఉన్నారని. వీరంతా కల్సి నాకు వైకుంఠ ప్రాప్తికి తొడ్పుపడారని తెలుసు కాని నేను మృత్యువుకి భయపడటంలేదు. ఏమైనా గాని చచ్చేముందుగా నా కథంతా విన్న తరువాత మీలో. ఇంత మందిలోఒక్కరికైనా క్రమ ఇది నిజమనిపిస్తే. కనీసం మీలోనే చన మస్తిష్కమున నాటితే నా జన్మ ధన్యమైనట్లుగా భావిస్తూ ప్రాణాలు విడువటానికి సంసిద్ధుణ్ణి అయి చెప్పుచున్నాను. నేను మీకు మరొకసారి మనవి చేస్తున్నాను నేను నిర్దోషినని— ఉపాయ హీనుణ్ణి అయి నేను ఆ పని చేశాను. అట్టి దౌర్భాగ్య స్థితిలో అసహాయ స్థితిలో ప్రకృతి సహజ నిద్దమైన నిందితుడిగా మీ ముందు నిలబడ్డాను

"మాధవి"ని నేను ప్రాణంకన్నా ఎక్కువగా ప్రేమిస్తూ ఉంటాను. నాకు తెల్సు నా ఈ మాటలకి మీలో మీరు నవ్వుకుంటారని. నవ్వొక ఉన్మాదిగా తలుస్తారని. కాని మీరు నా గుండె చీల్చి చూచినా నేను చెప్పేంత మీరు చూడగలరు. ఇందులో అణువంత కూడ అతిశయోక్తి లేదు. నేను జీవితంలో మాదవిని తప్ప వేరొక స్త్రీని కన్నెత్తిచూడలేదు. ఇంకొక స్త్రీ నాజీవితంలో కారణిల్లి లేదు కూడా మాదవితో తొలిసారి జరిగింది-ఆనాటి బ్యాచ్‌కి లేబరేటరీ పరిచయంచేస్తూ ఉండగా అవజ్రపైడూర్యాల్లో, ఈ వజ్రం తళుక్కున మెరిసింది అంతకు ముందు ఆ కాలేజీలో ఎందరో ఆడపిల్లలు విద్య నభ్యసించారు. కానీ ఇంత అందమైన, తెలివైన, చలాకీ అయిన పిల్ల కాలేజీలో అంతవరకు అడుగుపెట్టలేదు. చాలామంది లెక్చరర్లు అదేఅంటూండే వాళ్లు అదృష్టవశాన నేను అప్పుడు ఆ కాలేజీలో లేబరేటరీ డిమాన్‌స్ట్రేటర్‌గా వచ్చాను. కొద్దిరోజుల్లోనే తెల్సుకోగల్గాను. మాస్నేహం, పరిచయం, ఎక్కువఅవుతూ మేము ఒకరికొకరం మరీ నన్ని హితులం అవుతూ మామధ్య దూరాన్ని చెరిపివేసింది. కానీ మామధ్య సామాజికమైన ఓ పెద్దఅడ్డంకిఎదురైంది. ఈ సామాజిక అవరోధాన్ని అధిరోహించే ఉపాయం ఆలోచించేశాం. కానీ అప్పటిపరిస్థితుల్లో నా ఆర్థికస్థితి బాగా లేదు. నేనొక మధ్యతరగతి యువకుడిని అంతకు కొద్దిమాసాలిందటే నా తండ్రి స్వర్గస్థులై నారు. ముగ్గురు చిన్న చిన్న తమ్ముళ్ళు, చెల్లెలు. తల్లి నాళ్ళభారం నా మీద ఉంది

ఇలాంటి సమయంలో నాకొక విచిత్రమైనవ్యక్తి తప్పనిసరిగా జ్ఞాపకానికొస్తాడు. ఆయనెవరో కాదు-స్వయానా మావినతండ్రే. కానీ ఈ జ్ఞాపకమే నాజీవిత గమనాన్నిమార్చి అనేక కష్టనష్టాల్ని భరించేలాగ చేసింది. ఆయన్నుంచి ఏదేని సహాయం అర్థించటానికి నా మనస్సేమిటో భయభ్రాంతితో వివ్వలితమైపోతుంది. నేను చిన్నప్పటినుంచీ చూస్తున్నాకదా, మాఇళ్ళల్లో ఎప్పుడు చూసినా ఏదోఒక సందర్భంలోగాని, మాటల్లోగాని మధ్యమధ్య మాబాబాయి గురించి చర్చనడుస్తూనేఉంటుంది. అది ముఖ్యంగా నేను బాలమయాల్లో ఉన్నప్పుడు. ఆదేమిచిత్రమోగాని నేను మా వాళ్ళతోకల్సి మాట్లాడిన సందర్భాల్లో ఎవరోఒకరు తప్పకుండా మామాటల్లో మాబాబాయిప్రస్తావన తెస్తూనేఉంటారు. అప్పటికే బాబాయిగురించి ఇరుగు పొరుగువారు రకరకాలుగా పోలోపోటి మాటలు అంటూండగా వినిఉన్నాను. అనేకం నేను ప్రత్యక్షంగా చూచిఉండటం వల్ల నేను ఆయన్ని గురించి ఒక నరవకువుగా నిర్ణయించుకొన్నాను. ఈ భూప్రపంచంలోని 'పాపకార్యాల్లో' ఏ ఒక్కటీ అతడువదిలి పెట్టలేదు ఇంకెన్నో ఘోరహత్యలవల్ల ఆయన విపరీతంగా సంపాదించాడు.

బాబాయి మాటంటేనే అమిత శాంత స్వభావంగల మా నాన్న ఉగ్రుడైపోతాడు. ఇలాంటి కారణాలవల్ల అప్పటివరకూ చూడని బాబాయిగురించి తెల్సుకోవాలనే కుతూహలం ఇనుమడించింది. ప్రచ్ఛన్నమైనఅసమాధానాలు ఆకర్షణలవల్ల నేను అనుకోకుండానే వాళ్లో ఒకరకమైన ఉత్సుకత ఏర్పడింది. నేను ఈరోజు తెల్సుకోకల్గుతున్నాను. ఎందుకంటే అచేతనావస్థలో అలోచనా రహితమానసంతో వ్యవహరించడంవల్ల కల్గినవిలక్ష వ్యవహారాలవల్ల ఇప్పుడు ఇదంతా గుర్తుకొస్తున్నది మాబాబాయి గారు హైదరాబాదుకు యాభై అయిదు మైళ్ళ దూరంలో పడమటగా ఓ చిన్నపాటి ప్రదేశంలో ఉంటూండే వాడు. ఇంతకు ముందు నేను జీవితంలో ఆయన్ని ఎన్నోసార్లు చూడటం జరిగింది గాని ప్రత్యేకంగా ఆయన గుణగణాల్ని చూడటానికి అంత సరియైన అవకాశం నాకు కల్గలేదు. కానీ మా తండ్రి మరణానంతరం ఆయన్ని విశ్వరూపాన్ని చూడకల్గాను. అతడు మా తండ్రి మరణానికి వచ్చినప్పుడు ఆదే రోజున వెంటనే వెళ్ళిపోవాల్సినంత విపత్కర పరిస్థితి వచ్చింది. అతన్ని మా అమ్మ ఇంట్లో ఆడుగు పెట్టనివ్వలేదు. గుమ్మం దాటి లోపలికి రావటానికి ఒప్పుకోలేదు బాబాయి ఎందుకో ఏమో బాబాయి బతిమాలాడు. కానీ అమ్మది ఒకే మాట. తమ జీవించి ఉండగా అతడు ఈ ఇంట్లో అడుగు పెట్టలేదు. మా నాన్న ఆమెకి ఇదే ఆదేశం ఇచ్చి వెళ్ళాడట బాబాయిని గురించిన అసలు పరిచయం ఆరోజున జరిగింది. బాబాయి చాలా ఒడ్డూ పొడుగైన మనిషి. మొహం చాలా మొటు స్వభావంగా కనపడుతుంది గడ్డమూ మీసాలు పూర్తిగా మబ్రం చేసి ఉంటయ్. అప్పుడు బాబాయి వయస్సు యాభై-యాభై అయిదు ఉండేదేమో. కానీ మనిషి చాలా దృఢంగా చెక్కు చెదరకుండాడుగా ఉంటాడు. శరీరం రంగు కాగి రేకులా ఉంటుంది. కళ్లు బహు తేజస్సుగా మెరుస్తూ ఉంటయ్. నడుస్తున్నప్పుడు కుడికాలు కొంచెం ఎగదేస్తూ కుంటి వాడేమో నన్నట్లుగా నడుస్తాడు. సాధారణంగా ఎప్పుడూ నోట్లో తమలపాకు వేసుకుని ఉండాల్సిందే అతడు అక్కడున్నది కొద్ది సమయమే అయినా వాతావరణం పూర్తిగా కలుషితం అయింది. అక్కడ చేరిన జనాలంతా

(మిగతా 4వ పేజీలో)

ప్రేమ స్వరూపమే భగవంతుడు

అనువాదం ఎస్. ఎన్. రావు

మూలం టాల్‌స్టాయ్

ఒక పట్టణంలో ఒక మారు మూలగా ఒక చిన్న గదిలో మార్టిన్ నివసించుచుండెను. ఆ గదికి ఒక కిటికీ ఉన్నది. ఆ కిటికీలో నుంచి చూస్తే బజారులో పోయే వారి పాదాలుకనుపించుతాయి. చెప్పులు, కుట్టుకొని పొట్టపోసుకునే వాడు మార్టిన్. ఆ చుట్టు ప్రక్కల వారందరితోనూ పరిచయమున్నది. మార్టిన్‌కు అక్కడ వారంతా చెప్పులు, బూట్లు, మార్టిన్ దగ్గరే బాగు చేయించుకొనే వారు. చక్కగా కుట్టి, ఎక్కువ చార్జీ చేసేవాడు కాదు. మాట అన్న ప్రకారం చెల్లించుకొనే వాడు. నీతి, నిజాయితీగా ఉండేవాడు. అందువలన అతనికి ఎప్పుడూ పని వుండేది

వయస్సు ముదిరిన కొద్దీ. ఆత్మను గురించి. దేవుడ్ని గురించి ఎక్కువగా మార్టిన్ ఆలోచించే వాడు. అతడు యుక్త వయస్సులో వుండగానే అతని భార్య ఒక కుమారుని కని చనిపోయింది పిల్లవానికి మూడు సంవత్సరాలు వచ్చిన తర్వాత చెల్లెలు దగ్గరకు పంపుదామని ఆలోచించాడు. ఇతే పిల్లవానియందు వుండే మమకారం చేత. విడవ లేక తన దగ్గరే వుంచుకొన్నాడు. మొదట్లో మార్టిన్ ఒక యజమాని దగ్గర పని చేశాడు. అప్పుడు అతనికొకకుమారుడు పుట్టాడు. ఆ పిల్లవాడు పెరిగి పెద్దవాడైనాడు గాని అతనికి జబ్బుచేసి ఒక వారం రోజులకు చనిపోయినాడు. మార్టిన్ ఎంతగానో విలపించాడు. దైవాన్ని కూడా నిందించాడు. చర్చికి పోవటం కూడా మానివేశాడు.

ఒక రోజున మార్టిన్ వ్యాగ్రామం నుంచి ఒక ముసలి యాత్రికుడు పవిత్ర స్థలాలను సందర్శిస్తూ మార్టిన్ దగ్గరకు వచ్చాడు. మార్టిన్ తన విచారాన్ని అతనితో చెప్పుకొన్నాడు. "నాకు జీవితం మీద ఆశ లేదు. భగవంతుడు నన్ను కూడా త్వరగా తీసికొనిపోతే బాగుంటుంది. అదే నా కోరిక. ఈప్రపంచంలో ఉండాలనే ఆశ నాకు లేదు" తన అరాటాన్ని మార్టిన్ ఆ యాత్రికునకు చెప్పుకొన్నాడు.

"మార్టిన్ నీవు ఆ విధంగా చెప్పే అధికారం నీకు లేదు. భగవంతుని లీలను గురించి మనము విచారణ చేసే అధికారం లేదు. నీ కుమారుడు చనిపోవాలని. నీవు జీవించాలని భగవంతుడు తలపోసి వుంటాడు. ఆ యన లీలలు మనకు అర్థం కావు. నీవు నిరాశ పడినందువలన లాభంలేదు." అన్నాడు యాత్రికుడు.

"నేను దేనికోసం జీవించాలి?" అని ప్రశ్నించాడు మార్టిన్.

"దేవుని కోసం, మార్టిన్, భగవంతుడు నీకు జీవితం ప్రసాదించాడు. నీవు ఆ భగవాన్ నిమిత్తం జీవించాలి. ఆ సంగతి నీవు గ్రహిస్తే విచారపడాల్సిన అవసరముండదు. హాయిగా వుంటావు."

కాసేపు మౌనం చాల్చి, "దేవుని కోసం ఎట్లా జీవించటం?" అని ప్రశ్నించాడు మార్టిన్.

"దేవుని కోసం ఎట్లా జీవించాలో క్రీస్తు మనకు చెప్పే వున్నాడు. బైబులు చదువు నీకు తెలుస్తుంది."

ఈ మాటలు మార్టిన్ హృదయానికి తాకినవి. ఆ రోజునే బజారువెళ్ళి పెద్ద మెంటుకొని చదవటం ప్రారంభించాడు. అందులో అనక్తి పెరిగింది, ఒక్కొక్క సుడు ఎంతసేపు చదువుతున్నదీ, తెలిసేది కాదు ప్రతిరాత్రి చదివేవాడు చదువుతున్న కొద్దీ ఉత్సాహం, ఆనందం కల్గేది. భగవంతుని గురించి బాగా అర్థం అయ్యేది. ఎంతగానో ప్రార్థించే వాడు. అప్పటి నుంచి మార్టిన్ జీవితంలో మార్పు వచ్చింది. అది వరకు అప్పుడప్పుడు వోడ్కా త్రాగేవాడు. స్నేహితులతో కలిసి తిరిగే వాడు. పరుష వాక్యాలు మాట్లాడే వాడు. యిప్పుడు పూర్తిగా మారిపోయినాడు యిప్పటి జీవితం ప్రశాంతంగాను, హాయిగాను ఉన్నది. ఉదయంపూట పని చేసేవాడు. సాయంత్రం దీపం దగ్గర కూర్చొని పుస్తకం చదివేవాడు. అతని మనస్సుకు ఎంతో ఆహ్లాదంకల్గేది.

ఒకనాడు మార్టిన్ రాత్రి ప్రొద్దుపొయ్యే వరకు చదువుచుండెను. లూకా వ్రాసిన గ్రంథాన్ని చదువుతున్నాడు. అందులో అరవ అధ్యాయంలోని విద్యాన్ని గురించి ఆలోచించుచుండెను. "ఒక దవడ మీద కొట్టితే రెండవ దవడ మీద కూడా కొట్టమను. ఎవ్వరేది అడిగితే అది యిచ్చివేయుము. తీసికొన్న వస్తువులను తిరిగి అడగవద్దు. నీ శరీరం మీద చొక్కా తీసికొంటే కోటుకూడా యిచ్చివేయుము." అని చాలా భావము ఇంకా యితర పద్యాలు కూడా చదివాడు.

ఓ దేవుడా. దేవుడా అని ఎందుకు పిలుస్తావు. నే చెప్పిన పనులు ఎందుకు చెయ్యవు? నా దగ్గరకు ఎవ్వరైతే వచ్చి నే చెప్పిన వాటిని విని, ఆ ప్రకారం నడుచుకుంటాడో, అట్టి వాడు ఎట్టి వాడో నీకు చూపిస్తాను. అతడెట్టి వాడంటే, గట్టి పునాది మీద యిల్లు నిర్మించినట్టివాడు. వరదలు, వాగులు వచ్చినా ఆ యింటిని ఏమీ చేయలేవు. నే చెప్పిన విషయాలు విని, వాటిప్రకారం నడవనివాడుయెట్టివాడంటే,పునాది లేకుండా యిల్లుకట్టినవాడు. అట్టియిల్లు వరదవస్తే ఆ సాంతం పడిపోతుంది. ఎంతో నష్టం సంభవిస్తుంది." ఈ పద్యాలు చదువుతుంటే మార్టిన్‌కు ఎంతగానో ఆనందంగా ఉన్నది. కళ్ళబోడు తీసి పుస్తకంమీద పెట్టాడు. చదివిన పద్యాలను గురించి ఆలోచన మొదలెట్టాడు. అతని జీవితంతో పోల్చుకున్నాడు. "నే కట్టిన యిల్లు రాతిమీద నిర్మించాలా లేక యిసుకమీదనా? అది రాతిమీద అయినట్లయితే మంచిదే ఒంటరిగా కూర్చుని దేవుడు చెప్పిన దంతా చేశానని అ

స్కెచ్

ఆగిపోయిన చదువు

పులిపాక రాజేశ్వరి

గడియారం ముల్లు తొమ్మిది మీదకు జరిగింది క్రొత్తవు స్తకాలు పట్టుకుని బయలుదేరాను. ఆరోజే కాలేజి జీవితంలో తొలి అడుగు వేస్తున్నరోజు. నిర్మలకూడా రెడీగా ఉంది. ఇద్దరంలిసి బయల్దేరాము ఉషారుగావున్నా రెండు కుగా ఉంది. గడ్డకాలం ఒళ్లు తెలియకుండా నడుస్తున్నాము నిర్మల బ్లాక్ మేట్. అదీకాక నా అతిముఖ్యస్నేహితురాలు.

"అంతా కొత్తగా ఉటుందికదే?" నిర్మల అడిగింది.

చిన్నగా నవ్వాను నేను "అవును క్రొత్తగానే ఉంటుంది మన వాగుడు కాస్త క్లాస్యాలి"అన్నాను.

కాలేజికి వస్తున్న ఒక్కొక్క అమ్మాయిని చూస్తూ ఆశ్చర్యపోతున్నానేను ఒక అలంకరణా? ఒక లోకమా? రకరకాల ఫాషన్లు. లిప్‌స్టిక్ చిరునవ్వులు కొండుఇడల విమరులు, పెర్లిన్ చీరెల రెపరెపలు కాటుకకన్నులవాల్చూపులు. సన్నని నడుముల మెలికలు 'ఓహ్ ఒక టేమిటీ' క్రొత్తగా వి.యు.సి.కి వచ్చిన అమ్మాయిలందరూ కొరుకుగా మంచున్నారు అలవాటయినవారంతా తమ తమ క్లాస్‌రూంలలోకి వెళ్ళిపోతున్నారు మితిలేని ఆనందంలో ఒళ్ళు నొక్కళ్లు మొహం చేటంత చేసుకుని పలకరించుకుంటున్నారు. బెల్ అయింది ప్రొఫెసరు బయలుదేరారు అందరూ ప్రేయర్ అయిపోయింది. ఎవరో ఒక చుట్టుకుదురు మహాశిల్పి వీరో కావేవు చెప్పింది. అవిడ కీచుగొంతుక ఏ శబ్దాలను వల్లిస్తుందో అర్థంకాలేదు నాకూ నిర్మలకి. అందరం క్లాసులకి బయలుదేరాము పీరియడ్స్ గడిచిపోతున్నాయి. ఒక్కొక్క లెక్చరర్ వస్తున్నారు. ఏదో చెబుతున్నారు.వింటున్నట్లే ఉన్నాను. ఒక్కొక్కమ్మాయిని పరిశీలిస్తున్నాను. లాస్ట్ పిరియడ్ ఫ్రీ అందరినీ ప్రండ్ షిప్ చేసుకుంటున్నాను. అందరూ ఒకసారి మాట్లాడారు. క్లాస్ మేట్సూ మా టీచరూ అందరూ వచ్చేశారు. ఉపాదూరా ఆడుకుంటున్నాము. అది కాలేజియో లేక మ్యాంలో తెలియటం లేదు.

ఉలిక్కిపడి లేచికూర్చున్నాను. నన్ను తెల్లాయి లేపుతోంది ఇదంతా కలఅన్న మాట ఆలోచిస్తూ పడుకున్నాను అబ్బ ఎంత బావుందికల మళ్ళీఈజన్మలో నిజంగా కాలేజికి వెళ్తానా? కాదతో నిండిపోయింది మనస్సు.

"అక్కయ్యా కేమిటే చక్కగా పడుకుని గంటలదాకా పడుకున్నా ఎవరూ ఏమనరు. రాత్రి కొంచెంసేపు చదువుకోవచ్చు. దానికి చదువులేదుగా" తమ్ముడు అంటున్నాడు.

దీర్ఘంగా నిశ్వసించాను నేను "అవును ఇక నిద్రపాక ఏముంది ఎప్పుడూ నిద్రపోవచ్చు ఇక జీవితానికి నిలువేముంది జీవితంలో తీయని కల పోయిన బాట విద్యార్థి జీవితము అయిపోయిందిగా ఇక ఒకటే ఒంటెద్దుబండి జీవితము. నిశ్సారమయిన దారి. చదువుకోవాలన్న దిగులు లేదు పరీక్షలన్న భయం లేదు హోంవర్క్ చేయలేదని బాధ లేదు అబా ఒకటే నిద్ర తిండి. అంతేగా" అలోచిస్తున్న కొద్దీ బాధగా ఉంది లేచికూర్చున్నాను. అప్పుడే 7 గంటలు అయింది.

కిటికీలోంచి చూశాను. నిర్మల వాళ్ళ ఇంటి గుమ్మం ముందు నిలబడి ఉంది లేలేత కిరణాలు నిర్మల సుందర ఫాలతలంపైమృదువుగాతాకుతున్నాయి నిర్మల ముఖం అనిర్వచనీయమైన ఆనందంలో వెలిగిపోతోంది నిర్మల సన్నని శరీరం మెరుస్తోంది. వాపైపు చూసుకున్నాను నేను. అద్దంలోని కురుచైన నా ప్రతిబింబం చిన్నగా నవ్వింది ఈ మధ్య సంఘటన గుర్తుకు వచ్చింది నాకు.

ఆరోజు కాళ్లానుమేటు లతవచ్చింది. నిర్మల నేమా లతా కూర్చుని మాట్లాడుకుంటున్నాము.

"ఏమే విజ్జీ నీ చదువు సంగతి ఏమయింది " అని ప్రశ్నించింది లత

ఒక్కమాటు మొఖం ఉదాసీనంగా మారిపోయింది.

"ఏమైంది ఫుల్ స్టాప్ పెట్టేశాను" పాధ్యమయినంత నవ్వుతూ అన్నాను.

"ఏమిటో లేపే మాలాంటి మొద్దులకి చదవనో అని మొత్తుకుంటే చదవమని పోరు పెడ్తారు. నువ్వు చదువుకానంటే నీకు చదివే అవకాశాలు లేవు" లత అంది మళ్ళీ.

నేను మాట్లాడకుండా ఊరుకుకున్నాను. నిర్మల మరో వైపు తిప్పి ది సంతాపణను

'ఎన్ని పూట్లఅన్నంతింటున్నా వే"లత ప్రశ్నించింది

'నువ్వు ఎన్నిపూట్ల తింటున్నావేమిటి? అసలే కంట్రోలుగా ఉంది" అన్నాను.

"పరీక్షల తరువాత నేను రెండు పొన్లే తినటం. నువ్వు మూడ పూట్ల మెక్కుతున్నావటగా" లత హేళనం చేసింది

"రోజూ మా అమ్మతో గొడవగా వుండే కాలేజిలో అదరూ సన్నగా బాలాకుగా ముట్టుకుంటే జారిపోయేలా ఉంటే మరం రోడ్డు రోలర్‌లా నడుస్తున్నా మో దొరుకుతున్నామో తెలియకుండా నడుస్తుంటే ఎట్లాగే రోజూ లోపలదర్గర మా అమ్మతోకుస్తీ చేసి మరీ తగ్గించి తింటున్నాను" నిర్మల సమాధానమిచ్చింది.

"విజ్జికి అంతా పోయి నిర్మలా! హాస్టల్‌లో ఉంటే రాలీ రాలకుండా రుచీ పచీ లేకుండా వెధవతిండిపెడ్తారు. అప్పటికి విజ్జి మనిద్దరికన్నా డబలేయిపోయింది ఇహా ఆచదువు లేదుగా ఊరికినే కూర్చుని ప్రిం గుతుంటే ఒకచిన్నపైఅ రబ్బర్ బంతిలా తయారవుతుంది" గట్టిగా నవ్వుతూఅంది లత.

చివుక్కుమంది నామనసు. నిజమే తగిన పరిశ్రమ లేకపోతే ఒళ్లుబరువెక్కుతుంది. అది అన్నట్లు వాళ్లు ఎండుటాకులల్లె గాలికి ఎగిరిపోయేటట్లు ఉంటే నేను పర్వతంలా ఊరిపోతాను.

"ఏమే అప్పుడే మొఖం మాడిపోయిందేం? ఈమధ్య విజ్జికి ఏదిఅన్నా కోపం వస్తోంది." లత సంజాయిషీ యిస్తున్నట్టుగా అంది

ఇదివరకు ఎంతసరదాగా ఉండేదాన్ని. క్లాసులో అందర్నీ పలకరిస్తూ చలాకీగా ఉండేదాన్ని. ఇప్పుడు వాళ్ళేదైనామాటలుఅంటే మొఖం మాడ్చుకుంటున్నాను. అనవసరంగా బాధపడ్తున్నాను. బలవంతంగా చిరునవ్వు తెచ్చుకున్నాను మొఖంమీదికి.

ప్రతిదీఅంతే అన్నీ అడ్డదారులలో ఆలోచించడం ఎక్కువయిపోయింది.

నిర్మలను చూస్తున్నకొద్దీ కన్నీళ్ళు ఆగలేదు తను ఇవాళ నిజంగా కాలేజికి వెళ్తోందా? క్రొత్తస్నేహితులు. క్రొత్త వాతావరణం. క్రొత్తవు స్తకాలు అంతా క్రొత్తగా ఉంటుంది. ఇన్ని ఘనత్వరాలు వాళ్ళే చదివిన నిర్మల నన్ను మరచిపోతుంది. నాకన్నా ఒకమెట్టు పైకి ఎక్కుతుంది

"ఏమిటేనిద్రి పక్కమీద ఆలోచన చదువులేకపోతే ప్రొద్దున్నే లేవనక్కర లేదేమిటి" అమ్మ కేకేసింది.

లేచి పక్క ఎత్తాను. నిర్మల యింకా గుమ్మందగ్గరనుంచి కదలలేదు. ఎప్పుడు వైమవుతుందా? అని ఎదురుచూస్తోంది కాలేజు చిన్నవ్వుటనుంచి కాలోతిరిగిన నిర్మల ఒంటరిగా వెళ్ళిపోతోంది నేను రాకపోతే ఒక్కరోజుకూడా మ్యాంకి వెళ్ళేదికాదు. కాని ఇప్పుడు? నాతో సంబంధంలేకుండా నేను అసే ఒకమనిషిని ఉన్నాను అనే ధ్యాసశ్రేకుండాపాగిపోతోంది. నిర్మలతో నా అధ్యాయం ముగిసింది ఇక నేనింతే కాళ్ళనిచూసి సంతోషించడమే

అక్కయ్యా ఈ లెక్క చెప్పవా? తమ్ముడు అడిగాడు

'ఇప్పుడుకారుచాక్రికి చెబుతానులే" అని దోడ్లోకి నడిచాను. ఇదివరకు నిర్మల, అట్లాగే అడిగేది. "విజ్జి నాకి లెక్కఅర్థంగావడంలేదే కాస్తచెప్పవూ" అనేది

దానికి ఇప్పుడు అక్కర్లేదు. వాదగ్గర చదువుకున్న నిర్మల కాళ్ళా పైకి వెళ్ళిపోయింది నిర్మల తమ్ముడు వచ్చాడు మా యింటికి

"ఏరా మీ అక్కయ్య కాలేజికి వెళ్తోందా?" మా తమ్ముడిప్రశ్న ముని ముసిగా నవ్వాడువాడు వాడి నవ్వులో అంతులేని గర్వం తమ్ముడు ముఖంలో అడివ్రదు అవును నేమా చదువుకోవడానికి వెళ్తుంటె వాడూ నవ్వేడు. మా అక్కయ్య చదువుకుంటోంది అని గర్వంగా చెప్పుకునేవాడు. వాడికి ఆ ఉత్సాహంలేదు, ఆ ఆశలేదు

'ఓమా అక్కయ్యవెళ్తో దిరా. మరి మన ఊళ్ళో కాదుగా. బస్ మీద వెళ్తుందిట మనంకూడా ఎప్పుడు వెళ్తామో కదరా?" నిర్మల తమ్ముడు వదనంలో ఆశాలతలు ఆ చిన్న బుర్రలో భవిష్యత్తుపై ఎన్నో ఆలోచన్లు ఒకప్పుడుసేమా అంతే అనిపించింది కాళ్ళకై మెడలో నైతపోక్కుపుతో తెల్లని పలువలతో రోగుల మధ్యన సేవచేస్తున్న నా రూపాన్ని నేను ఎట్లా ఊహానోనని ఊహించుకుసేదాన్ని కాని ఇప్పుడు దానికంతా భిన్నంగా కూలిపోయిన గోడలా అందని వందయిపోయింది

గలగల వడివడిగా పారే సెలయేటికి అనకట్ట కడితే ఉడుకులెత్తే యౌవనపు పొంగుని ఆణచేస్తే పొంగేపాలపై నీళ్ళు చిలకరిస్తే పరుగులెత్తే గుర్రానికి కళ్ళెం వేస్తే ఎటాపుంటుంది? కాదతో గిలగిల లాడిపోతాయి. నేనూ అంతే

క్రిందటినంవత్సరంతుసమయానికిఅర్థం కాని ఆలోచనలు. ఊహాలూవాలు, అనికుల ప్రశంసలు 'నీకేమిటి అదృష్టవంతురాలవు నీవాళ్ళకైపై ఆసరవ్యక్తి దేవి పీఠం వేసుకుంది" స్నేహితురాళ్ళు మెచ్చికోలు ఏమిటి అదృష్టం ఎసి.ఎస్.ఎల్.సి.లో చదువు ఆ పేయట మా? చదువగల జ్ఞానముందని అనుపించుకుని చదువుకునే శక్తిలేకుండా పోవటమా? ముందువెనకల ఆలోచనలకూడా పేకమేడలు నిర్మించుకుని అవి సాగలేదని నిరాశతో క్రుంగిపోవటమా? ఏది అదృష్టం

'నాలోటితో అన్నకాళ్ళ ఇప్పుడు పాప కాలేజికి వెళ్ళటం లేదుటగా! అన్నీ ఉన్నా ఆ అదృష్టం ఉండాలమ్మా అటున్నారు ఆమాటు పేరంటానికి వెళ్లాను అమ్మ ఎన్నిసంభాషణలు ఎన్ని సానుభూతులు

ఏమిటమ్మా ఏమైనా పైకి చదువుతున్నావా? ఒకల్లాలిప్రశ్న

'అబ్బే చదవడం లేదండి"

అయ్యో అదేమిటమ్మా చదవకపోయావా? ఆసేయడం ఎందుకమ్మా? లేదండి కుదరదు బోళ్ళంత డబ్బు కావాలి పెనకకాళ్లు ఇంకా చదువుకుంటున్నారుగా? వా సమాధానం.

"హోస్లేమ్మా ఏం చేస్తాం? ఏ దోలే ఏ ఉంటే ఎంత బాగుంటుంది. ఎవరూ చెట్టు! అ కాయ అవిడ పొమకూతి

"నిజంగా ఈ ఆడళ్ళేమ్మ ఒక మహాపాపం - వీన్ని! పోనీ ఇంకా చదివిస్తామా బోళ్ళన్ని కట్నాలు పోయాలి అదీ ఇదీ కుదరాలంటే మన మధ్యతరగతి కుటుంబాలలో ఏం కాలి పడుస్తాయి పెనగ గింజలు నమల్తూ కాపకమ్మగారు పాగడీశారు

"అవునే జానకీ! అదీ నిజమే. ఏమ్మా విజయా మీ వాన్న ఏమన్నా సంబంధం చూస్తున్నాడా?

పిగ్గులో చచ్చినంత పనయింది. చదువు మానేయ్యగానే పెళ్ళి

"నాకు తెలీద డి" మెల్లిగా సమాధానం ఇచ్చాను

"ఆ చదువు ఉ కే ఎట్లాగో తప్పదులే. చదువు అయిపోయిం తరువాత కూడా ఎందుకు? ఇంకా తరువాత పిల్ల ఎదిగి రావడంలా! ఏదో ఆ మూడు ముళ్లు పడేయించి వాళ్ళింటికి వాళ్ళని పంపించేస్తే ఒక బరువు అన్నాతీరుతుంది. మళ్ళీ జానకమ్మగారి పెళ్ళిముచ్చట్లు

నేనేమీ సమాధానం చెప్పలేదు. కాని చెప్పలేనంత బాధపడిపోయాను నేనంత బరువుగా ఉన్నానా? మొన్న మొన్నటి వరకూ చిన్నపిల్లలా రొడ్డ మీద గంతులేస్తూ తిరిగిన నేను చదువు అయిపోగానే అంత భారంగా కనపించానా?

మళ్ళీ ఇంకొక ప్రశ్న.

"ఏమిటోయ్ నీ స్నేహితురాలు నిర్మల చదువుకుంటోందిటగా?"

నిర్మల చదువుకుంటే నేను చదువుకోవాలని ఎక్కడుంది? ఏ మి టి వీళ్ళ ప్రశ్నలు?

"అవునండి అది చదువుకుంటోంది" గాద్గదికంగా అన్నాను.

'అయ్యో పాపం నిన్న మొన్నటి వరకూ కలసి తిరిగావాయె. ఎంత బాధ పడుతున్నావో పోనిలే ఆ హం ది పరీక్షలు అవీ. ఏవో ఉన్నాయిగా అని కట్టుచ్చుగా? మళ్ళీ అవిదే ప్రశ్నించింది.

"కట్టాలను కుంటున్నానండి.కత్తానా లేదో చెప్పలేను ముందే ఆశ పెట్టుకో దల్చలేదు నేను

ఆ! వాటికి మాత్రం తక్కువ అవుతుందా జానకి? పుస్తకాలు ఫీ ఖలు అన్నీ మొదలేనాయె? ఈ మధ్య ఆడపిల్లలందరూ ఆలుపేదో నేర్చుకుంటున్నారుగా? అది పాసయితే లోళ్లంత జీతం కూడా ఇస్తారుట. అవును కానీ నిజయా! ఏమన్నా ఆ పైపు నేర్చుకుంటావా? ఆపైపు మాస్టారికి మీకు ఏదో చుట్టరికం ఉంది. ఏదో మనకి తగ్గట్టుగా జీతం అవీ మాట్లాడుతామ" సుందరమ్మగారు అడిగారు

ఆపైపుకి మా త్రం తక్కువ అవుతుందని కాలోలు తనిదే అంచనా! అనలు ఇంకా మా యిం ట్లో ఆ ప్రస్తావన రాలేదు.

చీ ఛీ, ఆపైపెందుకండీ పది మంది మొగాళ్ళలో కూర్చుని ఆ ఉద్యోగం చెయ్యకపోతే ఏం పరవాలేదు లేండి. అంతగా ఉద్యోగం చెయ్యాలనుకుంటే ఒక టీచరుగా చేర్తే సరి ట్రైనింగ్‌కి వెళ్తే జాళ్లే కొద్దిగా ఇచ్చి నేర్చుకారట నిశ్చితంగా ఆడపిల్లలమధ్య గడపవచ్చు ఏదో ఆ పెళ్ళి సమయంవస్తే అదే సరిపోతుంది" ఒక పంకుచితురాలి సమాధానం.

కుండలో ఉన్న అన్నం కుండలో ఉండాలి మన కడుపునిండాలి. అన్నట్లు ఇంట్లోంచి బయటకి కదలకుండా మొగాళ్లతో మాట్లాడకుండా ఉండాలి.ఉద్యోగం రావాలి అంటే ఎట్లా గ మ్మా" తన సలహాని అంతంతగా తిని పారెయ్యటంతో చిన్నబుచ్చుకుంటూ అన్నారు మందరమ్మగారు.

వాళ్ళు ఒకళ్ళమాటలకి ఒకళ్లు అంత కోపం తెచ్చుకుని బాధపడుతుంటే వాళ్ళందరి మాటలకి నేనెంత బాధపడుతున్నానో వాళ్ళు ఆలోచించినట్లు లేరు

"ఇప్పటి నుంచి ఆ ఉద్యోగాలేమిటండి అందులో కూరుకుపోతే మళ్ళీ ఎప్పుడు నిముక్తి? ఏదో చదువుకోవాలెగాని చదువుకునే ఆడపిల్లలు ఉంటే ఒకపూట అన్నం మానేసి అయినా చదువుకోవాలి నేరయితేనా ఏమైనా సరే చదివించేదాన్ని, మా అమ్మాయిలకి చదువు అంటుకుంటా పోయిందేకాని చదువుకుంటే మాత్రం ఆపించేదాన్ని కాదు" లక్ష్మి వాళ్ళమ్మ అందుకుంది

అవిడకి బాగా చదువుకునేవాళ్లంటే ప్రాణం అవిడ నరనరాలు తగ్గిట్టు వాళ్ళమ్మాయిలు వట్టి మొద్దులైనా కూడ కాని వచ్చిన చిక్కేమిటంటే అందరూ తలా ఒకటి సజెస్టుచేసే వాళ్లు కాని సహాయం చెసే వాళ్లు లేరు అయినా జాళ్ళావరూ నాకు సహాయంచెయడానికి అన్నీంచింది

"ఎందుకులెండి అవన్నీ మనం చెప్పే వాళ్ళమే కాని చేసే వాళ్ళం కాదుగా ఇదంతా వాళ్ళమ్మా వాళ్ళు ఆలోచించుకోవలసింది. మనం ఎన్నయినా చెబుతాం" సుందరమ్మగారు లేచినుబ్బింది

అందరూ సానుభూతిగా ఒకసారి తలపంకించి చూచి వెళ్ళిపోయారు. బైటికి వెళ్తే ప్రతి వాళ్లూ అడగటమే. నువ్వు చదువుకోవడం లేదా? అని ఎందరికి సమాధానం.

ఒక్కొక్కప్పుడు ఏ డు పు పొ ర్లి పోయేది. మళ్ళీ చదువూ, వ రీ క్ష లు ఎంత బాగుంటుంది. ఎ వ రూ కూడా మునిలావాడే వ ంట్లో శక్తి లేనట్లుగా ఉన్నాడు మంచును కూడా తొలగించలేని బలహీనంగా ఉన్నాడు. "అతడ్ని విల్చి కాస్త టీ యిస్తే బాగా ఉటుందేమో" అనుకుంటూ మార్టిన్ చేతిలోని పని విడిచి తొందరగా టీ తయారు చేశాడు. తర్వాత తలుపు తీసి స్టెపాంచ్‌ను లోనికి ఆహ్వానించాడు "దేవుడు నిన్ను రక్షించుగాక! బానలాలన్నీ నొప్పులుగా వున్నాయి" అంటూ స్టేపాంచ్ లోనికివచ్చి శరీరం మీద ఉన్న మంచును దులుపుకుంటూ - వణుకుతూ పడేందుకు సిద్ధమైనాడు.

'తొందరపడకు— వి శ్రాం తి గా కూర్చుని ఒక కప్పు టీ త్రాగండి." అన్నాడు మార్టిన్.

స్టేపాంచ్ టీ త్రాగాడు అతడు టీ త్రాగుతుంటే, మార్టిన్ కిటికీలో నుంచి బయటకు చూస్తున్నాడు.

"యిప్పుడు ఎవరైనా వస్తారా?" స్టేపాంచ్ ప్రశ్నించాడు

"నీకు చెప్పలంటే నా మో షీ గా ఉన్నది యిప్పుడు ఎవ్వరైనా వస్తారని కాదు గత రాత్రి నేను పడోవిన్నాను అది నా మనస్సును పేరిస్తున్నది అది కలయో భ్రమో నాకు తెలియటంలేదు. గత రాత్రి క్రీస్తును గురించి చదువుతున్నాను. అతడు పడిన బాధలు నన్ను ఎంతగానో కదలించి వేసినాయి బహుశ అవన్నీ మీరు వినేఉ టారు-చెప్పండి." అన్నాడు మార్టిన్ "నిజాన్ను గాని నాకు చదువు రాదు " "నే చదివినది చెబుతున్నాను ఆ క్రీస్తుదేవుడు భద్రీయింటికి పోతే మర్యాదతో అదరంగా అదరించలేదు అట్టి సంఘటన నాకు సంభవిస్తే నేనేమిచేసేవాడ్ని"తన రక్షగా అనుకుంటుంటె ఎవ్వరో పిలుస్తున్నట్లు వినిపించింది. "నేను రేపు వస్తాను " అన్న శబ్దం వినపడ్డది అది నా మనోఫలకంలో నాటుకు పోయింది. నే చెప్పటానికి సిగ్గుపడుతున్నా ఆ భగవాన్ యిచ్చటకు వస్తారనుకుంటూ నిరీక్షిస్తున్నాను " అన్నాడు మార్టిన్.

స్టేపాంచ్ గ్లాసులో మం కొంచె టి పోసి త్రాగమన్నాడు "ఆ క్రీస్తు దేవుడు ఎవ్వరినీ ద్వేషించకుండా ఈ లోకంలో ఎట్లా సంచరించాడు-సామాన్య ప్రజలతో కలిసి మెలిసి తిరిగాడు-మనలోటి పాపుల నుంచి శిష్యులను త యా రు చేశాడు ఎవ్వరైతే గర్వపడతారో వారు పతనం చెందుతారు శీలసంపదతో దయగావుండే వారు గొప్ప కీర్తి గడిస్తారు మానవ జాతికంతా వారుగా సేవచేయాలి అంటూ ఆ క్రీస్తు బోధించాడు" అన్నాడు మార్టిన్.

ఈ మాటలు చెవుతుంటే స్టేపాంచ్ టి సంగతి మరచిపోయినాడు అతడు మునిలావాడు మళ్ళంగా దుఃఖంవస్తుంది ఇదంతా వింటుంటే. స్టేపాంచ్ చేతి ద్వయం నుంచి అశుధారలు కారుతున్నాయి.

"టీ త్రాగండి!"అన్నాడు మార్టిన్

స్టేపాంచ్ కృతజ్ఞత చెప్పుకుని లేచాడు.

"ఎప్పుడూఇక్కడ మీకు ఆదరణ అలిస్తుంది. మరొకసారి పిలుచుచుకొని రండి నాకు అతిథిగా ఉన్నందుకు సంతోషంగా ఉన్నది"అన్నాడుమార్టిన్.

స్టేపాంచ్ వెళ్ళిపోయినాడు, మార్టిన్ టీ త్రాగాడు

క్రీస్తుచెప్పిన సిద్ధాంతాలను గురించే మార్టిన్ ఆలోచిస్తున్నాడు. క్రీస్తు కోసం ఎదురుచూస్తున్నాడు. ఇద్దరు సైనికులు వెళుతున్నారు. తర్వాత ఇంటి ప్రక్కన ఉన్న ఇంటి యజమాని వెళ్లుతున్నాడు రొట్టెలు అమ్ముకునేవాడు కూడా వెళ్లుతున్నాడు వీళ్ళందర్ని మార్టిన్ చూస్తున్నాడు కొంత సేపటికి ఒక స్త్రీ వెడిపోయిన చెప్పులు తీసుకొని ఆ దారిని పోతున్నది ఆకాశానికి పేదరాలుగా ఉంది. చలిలో బిడ్డ ఉన్నది శరీరంమీదఉన్న గుడ్డలన్నీ చినిగిపోయి మాసిపోయి అసహ్యంగా ఉన్నాయి. చంకనఉన్న బిడ్డ ఏడుస్తున్నది. ఆమె సముదాయిస్తున్నది కిటికీలోంచి ఆమెను చూసాడు వెంటనే లేచి ఆమెను లోనికి ఆహ్వానించాడు ఆమె ఆశ్చర్యపడి మార్టిన్‌తో లోనికి వచ్చింది.

"ఆ స్టూల్ దగ్గర కూర్చుని చలికాచుకోమ్మా—బిడ్డకు పాలు యివ్వమ్మా" అన్నాడు మార్టిన్

"నా దగ్గర పాలులేవు. ప్రొద్దువట్ల నుంచి ఇంతవరకు తింటేతినలేదు." ఆమె చంటిబిడ్డకు పాలు ఇచ్చుటకు ప్రయత్నం చేస్తున్నది.

మార్టిన్ ఒక పళ్లెంలో రొట్టెను తెచ్చాడు అందులోంచి కొంత పులుసు పోశాడు బల్లమీద పెట్టి "తలితిర్చు కోమ్మా-బిడ్డను పాలతేతియ్యి నేను నిముదాయిస్తాను నాకు తెలుసు " అన్నాడు ఆమె రొట్టెను తినుట కారంభించింది మార్టిన్ బిడ్డను పక్కమీద పరుండబెట్టుకొని పక్కనే కూర్చున్నాడు బిడ్డనోటిలో వేలు పెట్టాడు కొరకకుండా మాత్రం చూచుకుంటుటున్నాడు. ఆమె రొట్టెను తింటూ మాటాడుతూ ఆమెసంగతి తెప్పించింది

"నేనొక పైనికుని భార్యను ఎనిమిది మాసాలక్రితం భర్తను ఎక్కడకో పంపారు యింతవరకు వారిజాడ నాకు తెలియలేదు నేను కొంతకాలం వంటమనిషిగా పనిచేశాను అప్పుడే బిడ్డ పుట్టింది అయింటివారు మా ఇద్దరను పోషించలేక పంపివేసినారు మూడు మాసాలమంచి పని దొరకక అవస్థ పడుతున్నాను నా దగ్గరఉన్న డబ్బంతా ఖర్చయి పోయింది నాకు తెలిసిన స్నేహితులాలు పనిచూపించుతానంటే వచ్చారు. అదీ లాభంలేక పోయింది

మార్టిన్ జాలిపొందాడు. తన దగ్గర ఉన్న పాత కోటును యిచ్చాడు ఆమె సంతోషపడ్డది దేవుడు నిన్ను కాపాడుగాక ఆ దేవుడే నన్ను నా బిడ్డను యిక్కడకు పంపించాడు. లేనియెడల నా బిడ్డ నాకు దక్కి వుండేది కాదు " అన్నది ఆమె

"అది నిజమే. ఆ దేవుడే నన్ను ప్రోత్సాహించాడు." అంటూ తనకు కలిగిన కలను గురించి ఆమెకు చెప్పాడు అందులో క్రీస్తుదేవుడు వస్తానన్నాడని కూడా చెప్పాడు

"ఎవ్వరికి తెలుస్తుంది? అన్ని సంగతులు జరుగుటకు అవకాశముంటుంది." ఆమె అంటూ మార్టిన్‌కు కృతజ్ఞత చెప్పి వెళ్ళింది.

ఆమె వెళ్ళిన తర్వాత మార్టిన్ భోజనం ముగించుకొని తన పనిలో నిమగ్నుడై వాడు కానిఅతని ధ్యానంకాకిటికీవైపే ఉన్నది. దానిమీద నీడపడిన ప్పుడల్లా తలెత్తి చూచేవాడు కొంత సేపటికి ఒక ముసలావిడ యాపిల్ బుట్ట పట్టుకొని కిటికీ ఎదురుగా నిలబడ్డది. ఆ బుట్టలో కొద్దిగా యాపిల్స్ ఉన్నాయి. ఆమె బుజాపై వేసుకున్న పుల్లల గంపా ఉన్నది అది బరువుగా ఉంటూన మార్టిన్‌కుప్రయత్నం చేస్తున్నాది పండ్లబుట్టను ప్రక్కగా పెట్టి నడుంకుట్టు న్నది అనిమయంలో ఒక పిల్లవాడు రివ్వునవచ్చి యాపిల్ తినికొని పారిపోవుటకు ప్రయత్నించాడు. వాడ్ని పట్టుకొని గుంజుతున్నాది వాడు తప్పించుకొనుటకు ఆమెను గుంజుతున్నాడు. చివరకు వాడిబుట్టు చిక్కించుకొని నిలబెట్టింది వాడు పెద్దగా అరచాడు. అదిచూచి వెంటనే మార్టిన్ ఆక్కడకు పరుగెత్తాడు "నేను తీసికోలేదు. నన్నెందుకు కొట్టావు?" అంటూ పిల్లవాడు ఏడుస్తున్నాడు

వాళ్ళిద్దరిని విడిపించాడు మార్టిన్ ఆపిల్లవాని చేతిని తీసికొని "అబ్బా. వాడ్ని పోని తమించు" అన్నాడు.

"వాడ్ని పోలిసులకు అప్పగిస్తాను. వాడికి పాఠం చెప్పాలి' అన్నది

"వాడ్ని పోనీఅవ్వా ఇకముందు చేయడులె - క్రీస్తుకోసమైనా వాడ్ని వదలివెయిఅవ్వా" అంటూ మార్టిన్ ప్రతిమలాడాడు.

అవ్వ అంగీకరించింది. పిల్లవాడు పరుగెత్తుటకు సిద్ధపడ్డాడు కానిమార్టిన్ వాడ్ని రోనివ్వలేదు "అవ్వకు క్షమార్పణ చెప్పు నీవు యాపిల్ తిస్తుంటే నేను చూశాను. ఇకముందు చేయనని చెప్పు" అన్నాడు మార్టిన్

పిల్లవాడు ఏడుస్తూ క్షమార్పణ కోరాడు మార్టిన్ ఒక యాపిల్ తిని బానికిచ్చాడు జాని ఖరీదు యిస్తానని చెప్పాడు

"ఈ కొంటె కుక్కలను దండించాలి. బుద్ధివచ్చేటట్లు చెయ్యాలి." అన్నది కోపంగా

"మానవమాత్రులం మనం అరకంగా అనుకుంటాం. దేవుని మార్గం వేరుగా ఉంటుంది ఒక యాపిల్ దొంగతనం చేసినందుకు వాడ్ని శిక్షిస్తే మనం నిత్యాదేవే పాపాలకు ఎవరు శిక్షించాలి?"

ఆ మునిలి అవ్వ మాట్లాడలేదు. ఒక నీతి కథను చెప్పాడు. అవ్వా పిల్లవాడు ఆ కథ విన్నారు "మనం క్షమించాలి. లేకపోతే దేవుడు మనలను క్షమించడు. అందరిని క్షమించాలి అందులో ఈ పిల్లవాడ్ని తప్పక క్షమించాలి." అన్నాడు మార్టిన్

"అది నిజమే. అయితే ఈ కుక్కలంకలంకా బొత్తిగా చెడిపోతున్నారు." అన్నది అవ్వ

"అందుకే పెద్దవాళ్ళమైన మనం మంచి మార్గాలు చేయాలి." అన్నాడు మార్టిన్.

"అదే నేను చెబుతున్నాను. వాకూ ఏడుగురు ఉన్నారు ఆ కాపోయి ఒక కూతురు మాత్రం మిగిలింది వాకు మునిమనుమలు ఉన్నారు. నాకు శక్తి లేకపోయినా వారికోసమే కష్టపడుతున్నాను. వాళ్ళంతా సన్నెంతగానో ప్రేమిస్తారు 'అమ్మమ్మా అమ్మమ్మా' అంటూ నవ్వుతూ కౌగిలిలు కొట్టుకూ నా చుట్టూ చేరుతారు" అంటూ ఆమె కథ చెప్పింది ఇదంతా విన్న పిల్లవాడు మునిలమ్మకు సహాయ పడుటకు సిద్ధపడ్డాడు తన కష్టాలెంచిని వాడికిచ్చింది. ఇద్దరూ కలిసి ప్రయాణం సాగించారు. మార్టిన్ వారివైపే చూస్తూనిలబడ్డాడు.

వారు వెళ్ళిన తర్వాత మార్టిన్ యింటికి తిరిగివచ్చాడు తనపని మొదలు పెట్టాడు. ప్రొద్దుగ్రుంకింది దీపం వెలిగించాడు తిరిగి బూట్లు కుట్టడం ప్రారంభించాడు. ఆ పని ముగించిన తర్వాత చదువు ప్రారంభించాడు. ఆ పుస్తకం తెరిచేటప్పటికి క్రితంరోజు పెట్టుకొన్న గుర్తుగా మరొక పేజీ వచ్చింది. ఇంతలోకే తనకు వచ్చిన కల గుర్తుకువచ్చింది ఆలోచిస్తుండగానే ఒక శబ్దం వినిపించింది అడుగుల చప్పుడు వినిపించింది. చీకట్లో మూలగా ఎవ్వరో ఉన్నట్లు తోచింది. "మార్టిన్. మార్టిన్ నే నెవ్వరో నీకు తెలియదా?" అటూ అతని చెవిలో శబ్దం ఎనిపించింది

"ఎవ్వరు వారు?"అన్నాడు మార్టిన్.

"నేనే" అన్న శబ్దం వినిపించింది. చీకటిగా ఉన్న మూలనుంచి స్టేపాంచ్ వచ్చి చిరునవ్వుతో నవ్వి మే మం వలె మాయమైనాడు.

"నేనే" తిరిగి శబ్దం వినిపించింది ఆ చీకటి మూలనుంచి ఒక స్త్రీ బిడ్డనెత్తుకుని వచ్చి చిరునవ్వునవ్వి అదృశ్యమైనది.

"నేనే" మరల వినిపించింది మునలమ్మ యాపిల్‌తో ఉన్న పిల్లవాడు కనపడి నవ్వుతూ మాయమైనాడు

ఈ దృశ్యాలకు మార్టిన్ ఆత్మానందపడ్డది వెంటనే కళ్ళజోడు పెట్టుకుని పుస్తకం చదవటం ప్రారంభించాడు ఆ పేజీ పైభాగమున ఈ క్రింది విధముగా వ్రాసి ఉన్నది

"నాకు ఆకలిగా ఉంటే ఆహారం పెట్టావు నాకు దాహంవేస్తే పానీయం ఇచ్చావు నేను అపరిచితుడను అయినా నన్ను ఆహ్వానించావు "

ఆ పేజీ అడుగున వ్రాసివున్నమాటలు "వారి అవసరాలను తీర్చి కాపాడటం నాకు సేవ చెయ్యటం వంటిది "

తన కల నిజే చిందని మార్టిన్ అర్థం చేసుకొన్నాడు అందరిని కాపాడే ఆ పరమాత్ముడు అరోజు తనదగ్గరకు వచ్చాడనియు ఆహ్వానించిన దకు సంతోషపడ్డాడు దీనులకు సేవచేయుట పరమాత్ముని సేవచేయటమనే నీతి ఈ కథానికతలవ కెలియును.

ప్రేమ స్వరూపమే భగవంతుడు

(శేష పేజీ తరువాయి)

వాదగ్గరకువస్తే. నేను కూడా అట్లాగే ప్రవర్తిస్తానా!" అనుకుంటూ మార్టిన్ నిద్దురపోయినాడు.

"మార్టిన్!" ఎవ్వరో చెవిలో పాడాతున్నా చెప్పుతున్నట్టుగా ఒక

ఈవారం గ్రహబలం

6-2-1966 నుండి 12-2-1966 వరకు

రచన : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్-20

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితి మీకు చాలాసంతృప్తి నీయగలదిగా ఉటుందని చెప్పటంలో సందేహంలేదు. మీకు రావలసిన డబ్బు ఈ వారంలో తప్పక మీ చేతికిఅందుతుంది. మొదటి రెండు రోజులూ ఆ తసంతృప్తి నీయగలవిగా లేకపోయినా మీరేమీ విచారపడవలసిన పనిలేదు. మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో అభివృద్ధిని గూర్చి మీరు చేసే ప్రయత్నాలు తప్పక సఫలం కాగలుగుతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ స్పెక్యులేషన్ లోనూ మీకు విజయమే లభించగలదని చెప్పగల వీలున్నది. మీ కుటుంబవాతావరణం మీకివారంలో తప్పక ఆనందోత్సాహాలను అందీయగలదిగా ఉంటుంది. వారాంతంలోని మొదటి రెండురోజులలోనూ మీ పిల్లల ఆరోగ్యం అంతగా సంతృప్తిని కల్గించలేక పోవచ్చు. అయినా దానివల్ల మీ మనశ్శాంతికి భంగంకలిగే పరిస్థితి మాత్రం ఏర్పడదు. మీ యొక్క శక్తి సామర్థ్యాలను మీ కుటుంబసభ్యులు వ్యక్తులూ బంధువులూసరిగా గ్రహించి మీకు మరింత ప్రోత్సాహాన్ని యివ్వగల పరిస్థితులు ఏర్పడగలవు మీరు తలపెట్టిన కార్యకలాపాలు వారమధ్యలో మీకు శుభ ఫలితాలకు యివ్వగలుగుతాయి సమాజంలో ఉన్నత స్థాయిగల వ్యక్తులు మీకు తప్పక సహాయపడగలరు.

వృషభం

కృత్తిక 2 3 4 రోహిణి మృగశిర 1 2

మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతి నీయగలదిగానే ఉటుంది కాని మీరే ఏవో కారణాలవల్ల పరధ్యానంగాఉండటమూ దానివల్ల మీ కుటుంబసభ్యులలో కూడా కొంత నిరుత్సాహం కల్గటమూ జరుగవచ్చు ఏది ఎలా ఉన్నా మీ బంధుమిత్రులు మీకు సంబంధించిన అన్ని విషయాలలోనూ మీకు తగినంత చేయూత నిస్తూ ప్రోత్సాహించగల్గుతారు. వారమధ్యభాగంలో మీకు అనేక విధాల అనుకూలమైన వాతావరణం ఏర్పడగల్గుతుంది. చాలా కాలంగా మీకు ఎదురౌతున్న చిక్కు పరిస్థితులు యికమీదట దూరం కాగల్గుతాయని నిశ్చయించవచ్చును. కాని మీలోమీకే నిశ్చయం కుదురక పోవటంచేత అప్పుడప్పుడు మీలో కొంత నిరుత్సాహంకూడా కల్గుతూ ఉంటుంది ఆర్థిక విషయాలు మీకీ వారంలో సామాన్యమైన సంతృప్తి మాత్రమే ఆదీయగలదిగా ఉటాయి ప్రథమార్థ భాగంలో మీరు ఎక్కువ మొత్తాలలో ధనవ్యయం చేయవలసిన అవసరం కలుగవచ్చు. ద్వితీయార్థ భాగంలో మీరాశించిన డబ్బుచేతికి అందటమూ దానిలో ఏ కొంత భాగమ దానా మీరు మీ భవిష్యత్భవిలాలకోసం వినియోగించుకోవటమూ జరుగగల వీలున్నది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన పురోగతి సాధింపజేసే సూచనలు కనబడుతున్నాయి.

మిథునం

(మృగశిర 3 4 ఆర్ద్ర). పునర్వసు1 2,3)

ఈ వారంలోని ఎక్కువ భాగంలో మీరు ఆర్థికమైన యిబ్బందికి గురికావలసి ఉండవచ్చు. అందువల్ల మీరు తలపెట్టిన కార్యకలాపాలకు కూడా విఘ్నంఏర్పడ వచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఏవో తీవ్రమైన సమస్యలు ఏర్పడి మీ మనస్సును కలవరపరచడం కూడా జరుగగల వీలున్నది. కాలం ప్రస్తుతం అనుకూలంగా లేకపోవటంవల్ల మీరు మీకు సంబంధించిన అనేక రంగాలనుండి కాలాన్కాలికంగా విరమించుకొనటమే మంచిది కాగలదు అవసరమైన చిక్కు పరిస్థితులకు గురికాకుండా ఎప్పటికప్పుడు మీరు జాగ్రత్త పడవలసిన అవసరం ఎంతయినాఉంది మీ ఆరోగ్యం విషయంలో కూడా మీరు తగుముందు జాగ్రత్తలు తీసుకొనటం శ్రేయస్కరం కాగలదు. ఈ వారంలో మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యం కూడా అంతగా సంతృప్తికరంగా లేకపోవటం వల్ల మీమనశ్శాంతికి భంగంకలిగే సూచనలు కూడా కనబడుతున్నాయి. దీని వల్ల మీరు కొన్ని ముఖ్యకార్యకలాపాలను కూడా వాయిదా వేయవలసిన అవసరం ఏర్పడుతుంది. సకాలంలో మీ మిత్రులు కూడా మీకు సహాయపడలేక పోతారు. అందువల్ల మీరివారంలో చాలా నిగ్రహంతో మెలగవలసిన అవసరం ఉంది.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి. ఆశ్లేష)

ఈ వారంలోని ద్వితీయార్థభాగం కంటె ప్రథమార్థభాగమే మీకు శుభాలను చేకూర్చగలదిగా ఉటుంది. అందువల్ల ఏ ముఖ్య కార్యకలాపాలనయినా ప్రథమార్థ భాగంలో తలపెట్టుకొని ముగించివేయటం మంచిది మీరివారంలో యిటూ బయటా క్రమించి పనిచేయక తప్పదు. ద్వితీయార్థభాగంలో మీదు ఎవ్వరితో ఏ విధమైన సంప్రదింపులు జరిపినా చాలా జాగ్రత్తవహించవలసియే ఉంటుంది. మీ ఆరోగ్యం కూడా ఈ వారంలో తగినంత సంతృప్తినీయలేక పోవచ్చు. మీ ఆర్థిక పరిస్థితి చాలా సంతృప్తి నీయగలదిగా ఉంటుందనిచెప్పే పావకాశం లేదు. మీ కార్యకలాపాలకు విఘ్నం కలగకుండా మీ నిత్యావసరాలకు సరిపోయేటంతటి డబ్బు మీ చేతికి ఎప్పటికప్పుడు అందుతూనే ఉంటుంది మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఏవో చిక్కు పరిస్థితులు ఎప్పటికప్పుడు ఎదురవుతూనే ఉంటాయి కాని వాటినిమీరు సవ్యంగా పరిష్కరించుకొనగలగటం కూడా సూచించబడుతూనేఉంది. ప్రథమార్థ భాగంలో కోర్టుకు సంబంధించిన విషయాలు మీకు విజయాన్ని సాధించి పెట్టగలవు. స్పెక్యులేషన్ మాత్రం లాభనష్టాలు కలుగుతూ మిమ్మల్ని ప్రోత్సాహపరచగల్గుతారు. అందువల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ విజయాన్నే పొందగల్గుతారని చెప్పగల వీలున్నది. కాని మీరు నిర్విరామంగా కృషిచేయవలసిన అవసరం మాత్రం తప్పక పోవచ్చును. అయినా మీ ఆరోగ్యంలో మాత్రం ఏమీ లోపం కలుగదు. మీరీ వారంలో ఏ పని తలపెట్టినా అది వృథా కాజాలదని మాత్రం దృఢంగా చెప్పగల వీలున్నది. ఆర్థిక విషయాలు మీకీ వారంలో తప్పక సంతృప్తినీయగలవిగానే ఉటాయి ఏదో రీతిగా ఎప్పటికప్పుడు మీ చేతికి డబ్బు అందుతూండటంవల్ల మీకు సంబంధించిన కార్యక్రమాలన్నీ నిర్విఘ్నంగా కొనసాగిపోతాయని చెప్పవచ్చు. వ్యాపారరీత్యానూ, స్పెక్యులేషన్‌లోనూ మీరీ వారంలో మంచి దనలాభాన్ని పొందగల సావకాశముంది కోర్టుకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగానే పరిష్కరింప బడగలవు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ1)

ఈ వారంలో ఎక్కువభాగం మీ మనస్సును ప్రశాంతమైనదిగాఉండగల్గుతుంది మీరు తలపెట్టిన కార్యకలాపాలలో తాత్కాలికంగా కొన్ని అవరోధాలు ఏర్పడినప్పటికీ వాటిని అధిగమించి మీరు ముందుకు సాగిపోగల్గుతారు. మీరు తలపెట్టిన ఏ కార్యక్రమమూ ఈ వారంలో నిష్ప్రయోజనం కాజాలదనిమాత్రం మీరుదృఢంగా విశ్వసించవచ్చును. మీ ఆరోగ్యం చాలా సంతృప్తికరంగా ఉటూ మీకు అన్ని విధాలైన సుఖభోగాలను అందజేయగల్గుతుంది. మీ ఆర్థిక పరిస్థితి మీకీ వారంలో చాలా సంతృప్తిని చేకూర్చగలుగుతుందని చెప్పగల వీలున్నది ఎక్కువ మొత్తాలలో డబ్బు మీ చేతికి అందుతుందని చెప్పేవీలులేకపోయినా ఈ విషయంలో మీరేవిధమైన యిబ్బందికి గురికావలసిన అవసరంమాత్రం ఉండదని నిశ్చయంగా చెప్పగల వీలున్నది. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధింపబడగలుతుంది. మీ పిల్లల ఆరోగ్యంలో కొంతలో లోపం కలిగినప్పటికీ దానివల్ల మీరు ఆందోళన చెందవలసిన అవసరం ఉండదు. మీ కుటుంబ వాతావరణం మీకు అనేక విధాల ప్రోత్సాహాన్ని చేదిగా ఉంటుందని చెప్పవచ్చును. మీ బంధు మిత్రులు మీ కన్నివిధాలా తోడ్పడతారని చెప్పటంలో సందేహం లేదు.

మకరం

(ఉత్తరాషాఢ2.3 4 శ్రవణంధనిష్ఠ1 2)

ఈ వారపు ప్రథమార్థభాగంలో మీరు కొంత ఆర్థిక యిబ్బందికి గురికాక తప్పదనే అనిపిస్తున్నది. తత్కారణంగా మీరు తలపెట్టిన కార్యకలాపాలలో విఘ్నం కలుగుతుందేమోనని మీరు భయపడటం కూడా జరుగగలదు. కాని మీ ముఖ్యావసరాలకు కావలసినడబ్బు మీ చేతికి అంది మీకు ఎక్కువ యిబ్బంది లేకుండా చేయగలుగుతుంది మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు యథారీతిగా పురోగమిస్తూనే ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలో మీకు విజయమే లభించగలదు. స్పెక్యులేషన్ ద్వితీయార్థ భాగంలో లాభదాయకమౌతుంది. మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీ మనస్సుకు ఆనందోత్సాహాలను అందీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు మీ బంధుమిత్రులూ, మీ కుటుంబసభ్యులు వ్యక్తులు మీకు సంబంధించిన అన్ని కార్యకలాపాలలోనూ మీకు తోడ్పడగల్గుతారు. మీరీవారంలో ఏ ముఖ్యకార్యం తలపెట్టినా అది విజయాన్ని పొందటానికి అనుకూలమైన కాలం ద్వితీయార్థభాగం మాత్రమే అందువల్ల ప్రథమార్థభాగంలో మీ కనుకూలమైన వాతావరణం ఏర్పడక పోయినా మీరు విచారించవలసిన పని లేదు. పని ఎలా ఉన్నా మీరు మీకు సంబంధించిన అన్నివిషయాలలోనూతగు జాగరూకతతో వ్యవహరించటమే అవసరం కాగలదు.

కుంభం

(ధనిష్ఠ 3 4 శతభిషం, పూర్వాభాద్ర 1,2 3)

ఈ వారంలోని మొదటి రోజు మాత్రమే మీ ఆర్థికపరిస్థితి మీకు పూర్తి సంతృప్తినీయగలుగుతుంది, మిగిలిన రోజులలో మీరి విషయంలో ఏ కొంత యినా అసంతృప్తిని పొందక తప్పదనే అనిపిస్తున్నది మీరు ఎదురు చూస్తున్న డబ్బు సకాలంలో మీ చేతికి అందకపోవటంవల్ల మీరు తలపెట్టిన కొన్ని కార్యక్రమాలకు విఘ్నంకూడా కలుగవచ్చు. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలకు సంబంధించిన విషయాలలో ఏవో చిక్కు పరిస్థితులు ఎదురుకావటమూ వాటిని మీరు సక్రమంగా పరిష్కరించవలసిన అవసరం ఏర్పడటమూ సూచింపబడుతున్నాయి మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు పూర్తి సంతృప్తి నీయగల్గుతుందని చెప్పే సావకాశంలేదు. మీ కుటుంబసభ్యులు వ్యక్తుల మధ్య ఏవో భేదాభిప్రాయాలు ఏర్పడటమూ దాని వల్ల మీ మనశ్శాంతికి భంగంకలగటమూ జరుగవచ్చు. మీ పిల్లల ఆరోగ్యంలో కూడా ఈ వారంలో లోపం సూచింపబడుతోంది. మీకు పాని తలపెట్టే వ్యక్తుల నుండి మీరు చాలా జాగ్రత్తపడవలసిన అవసరం ఉంది. యంత్రపరికరాలవల్ల మీ శరీరానికి హానికలుగకుండానూ. మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండానూ జాగ్రత్త పడవలసిన అవసరం ఎంతయినా ఉంది.

మీనం

(పూర్వాభాద్ర 4. ఉత్తరాభాద్ర. రేవతి)

మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతున్నప్పటికీ దానికంటె ఎక్కువగానే ఖర్చులు ఎదురవుతూండటంవల్ల మీరు యిబ్బందిపడవలసిన అవసరం కలుగవచ్చు. తలవని తలంపుగా ద్వితీయార్థ భాగంలో మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో ఏవో కొన్ని చికాకు పరిస్థితులు ఎదురు కాగలవు. కోర్టుకు సంబంధించిన విషయాలలో మీరు చాలా జాగ్రత్త వహించవలసి యుంటుంది. మీ కుటుంబ వాతావరణ మాత్రం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఆనందోత్సాహాలనూ అందీయగలదిగా ఉంటుందని చెప్పనవచ్చు. కాని మీ కుటుంబసభ్యులు వ్యక్తుల ఆరోగ్యంలో కొలది లోపంకలగటంవల్ల మీరు వారిని గురించి కొంత ఆందోళన చెందటమూ. అప్పుడప్పుడు కొలది యిబ్బందికి గురికావటమూతప్పక పోవచ్చును. ప్రథమార్థ భాగంలో మీరు తలపెట్టిన కార్యకలాపాలన్నీ విజయవంతమే కాగలుతాయి. ద్వితీయార్థ భాగం మాత్రమే మీరు చిక్కు పరిస్థితులను ఎదుర్కొనవలసిన అవసరం ఏర్పడుతుంది ఈ వారమంతా మీరు ఉన్నత స్థాయిగల వ్యక్తులతోకలసిమెలసి తిరుగుతూనే ఉన్నప్పటికీ వారివల్ల మీకే విధమైన ప్రయోజనమూ కలుగకపోవచ్చును. ఏ విషయంలోనైనా మీరు తొందరపడకుండా వ్యవహరించటమే శ్రేయస్కరం కాగలదని గ్రహించట అవసరం.

మీ ప్రశ్నకు జవాబు

1. ఎస్. పద్మమ్మ, రంగాపురం,:- మీరీ విషయంలో డాక్టర్ల నే సంప్రదించవలసి ఉంటుంది.
2. ఎస్. రామారావు, రంగాపురం- వచ్చే సంవత్సరంనుండి మీకు అన్నీ అనుకూలం కాగలవు.
3. పి. అశోక్ కుమార్, బేల్ పురా- లాభం లేదు.
4. మ. నారాయణ, సిద్దిపేట-ఏప్రిల్ లో కావచ్చును.
5. టి. లక్ష్మణరావు సిద్దిపేట-ఆగస్టు నుండి మీకు శుభము కలుగును.
6. ఎస్. శ్రీధరశాస్త్రి, మెదక్ -నమ్మకంలేదు.
7. ఎ.ఆర్. సత్యనారాయణ, హైద్రాబాదు-సఫలం కావచ్చును.
8. కె. భూమయ్య, యేడాకులపల్లి- కలుగును. వచ్చే సంవత్సరం
9. కా.శి.ప్ర. రావు, సైదాబాదు- ఆగస్టు సెప్టెంబరులలో కావచ్చును
10. బి. రాములు, కామారెడ్డి-రెండు సంవత్సరములు పట్టును.
11. యం. లింగయ్య, వరిగి-ఈ సంవత్సరమే కొంతఅభివృద్ధికనిపించును.
12. కె. బాపురెడ్డి, సిద్దిపేట-నిస్సందేహంగా.
13. బి. జా. రా. ప్రసాద్, హైదరాబాదు-ఆగస్టులో దొరకగలదు.
14. జే. ఈశ్వరయ్య, బెల్లంపల్లి-తిరిగి లభింపగలదు.
15. కె. ఆనందరావు, బెల్లంపల్లి- యూనివర్శిటీలోని ఉన్నత విద్య లభించగలదు.
16. రా. కిష్టయ్య, రామాయంపేట- ఈ సంవత్సరం ఆఖరులోగా.
17. గూడా విజయలక్ష్మి, హైదరాబాదు-అనుకూలమైనదే 1968లో
18. జే.జయప్రకాశరావు, బెల్లంపల్లి- ఇంజనీరింగ్ చదువగలసావకాశముంది.
19. కె. ఎల్ మధుసూదనాచార్య కరీంనగర్ -వచ్చే సంవత్సరం.
20. ఎమ్. ఏ. రహీమ్, కరీంనగర్ - సాధ్యమే అవుతుంది
21. యం. గోపాల్, అమరచింత-అవుతుంది ఈ సంవత్సరమే
22. కె. బాబురావు సికిందరాబాదు- ఈ సంవత్సరమే
23. యం. మల్లప్ప, యాలాల్ - కాగలదు.
24. మంగ ప్రసాదరావు, వరంగల్ - ఆగస్టులో
25. టి పి. చక్రపాణి సిద్దిపేట- లేదు.
26. జి. వాసుదేవరెడ్డి హైద్రాబాదు- అనుమానంతో ఏ పని చేసినా లాభం ఉండదు.
27. హనుమంతరావు తిరుపతి- పనియంలోను అనుమానించవలసిన అవసరంలేదు
28. ఎస్. పురుషోత్తం హైదరాబాదు- నమ్మకంలేదు
29. ఎస్. వెంకటయ్య, కరీంనగర్ - ఆగస్టు నుండి సంపాదించుకొనగలరు.
30. యం. లాలప్ప యాలాల్ -ముందు పరీక్షలో ఉత్తీర్ణులయ్యే ప్రయత్నం చెయ్యండి.

కూపను

పేరు ....

జనన సలము, సమయము తేదీ ....

ప్రశ్న వ్రాయుచున్న సమయము తేదీ ....

ప్రస్తుతపు వృత్తి మరియు చిరునామా ....

ప్రశ్న ....

(మీ జాతక చక్రము ఉన్న యెడల దీనితో జతపరచండి)

శ్రీమతి గాంధీ నాయకత్వబలం పెరిగే సూచనలు

భారత ప్రధాని ఎన్నిక రాజకీయ రంగంలో రేపిన దుమారం నెమ్మదిగా అణగారిపోయింది. ఢిల్లీ వీధులు తిరిగి దట్టమైన మంచుతో కప్పబడివున్నాయి. శ్రీమతి ఇందిరాగాంధీ కొందరికి ఇష్టమున్నా లేకపోయినా భారత దేశానికి ప్రధాన మంత్రి. విదేశ పత్రికలే కాకుండా స్వదేశములోని కొన్ని ప్రముఖ పత్రికలు సహితం "ప్రమాదకర పరిస్థితులలో భారత దేశంలో మరొక ప్రధాని" అనే ధోరణితో వ్యాఖ్యానించడం వింతగానే కన్పిస్తుంది. శ్రీలు అధికారం చలాయించడం అహజమేమి కాకపోయినా-అపూర్వమైన విషయం. సృష్టి-దానివిధానపై పరిశ్యాలు వ్యత్యాసముల దృష్ట్యా స్త్రీలకు సమాజంలో ఒక ప్రత్యేక పాత్ర ఉన్నది. బలంలో-బరువులో - పొడవులో - ఇతర ప్రధాన శారీరక పరిమాణములలో స్త్రీల దొక ప్రత్యేక పరిస్థితే కదా! స్త్రీల సామర్థ్యాన్ని గురించి వ్యాఖ్యాని చిన పండితులు మహా తమాషాగా వివరించారు. "స్త్రీ జానిజానో-లేక యజమానిగానో వుండగలదేగాని - మరో రకంగా వుండలేదు" అన్నాడు టాల్‌స్టాయ్ "ఓ! మహిళా-నీ పేరు అహంభావం" అంటాడు థాకరే. "స్త్రీ ఆశలకు హద్దు బహుశా ఆకాశమేనేమో అంటాడు హేమింగ్వే.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిగా ఎన్నికైనదోలేదో పై వ్యాఖ్యానములు వల్లించి-దేశంలో అవరించివున్న క్లిష్ట సమస్యలను ఈవిడ పరిష్కరించగలదా అనే అనుమానమును రేకెత్తి చడానికి ఇదొక ప్రయత్నమేమో అనిపిస్తుంది. ఇదంతా వింటుంటే ఒక ప్రఖ్యాత విమర్శకుడు "స్త్రీకి సహజంగా కొన్ని లక్షణాలలో బలహీనత వున్నా-ఇందిరాగాంధీతో పోటీచేసి గెలవాలనుకున్న ప్రముఖులు అంతకన్నా బలహీనులని ఎందు కనుకోకూడదు?" అన్న మాటలో కొంతైనా సత్యమున్నదేమో అని పిస్తుంది

ఇందిర ఎన్నిక విషయంలో పైన చెప్పబడిన వ్యత్యాసముల విషయమే కాకుండా రాజకీయ వైరుధ్యములు గూడా ప్రచారంలోకి వచ్చాయి. ఇందిర కాంగ్రెసులో సోషలిస్టులనబడే వారిని చుట్టూ వేసుకుని వారి సలహాలు పాటిస్తుందని ఏ నెహ్రూ విధానము లైతే దేశాన్ని అధోగతికి లాగి-పైగా పాకిస్తాన్ రెచ్చగొట్టి పెట్టాయో, ఇందిర-తండ్రికి నిజమైన వారసురాలేగా-ఆ విధానములను అనుసరించి దివాలా తీయిస్తుందని. అంతర్జాతీయ సమస్యలలో అవలంబించిన విధానము అనే పేరుతో అందరికి దూరమైనదికక్కులేకుండా చేస్తుందనీ, సోషలిజం పేరుతో అన్ని రంగములనూ ప్రభుత్వ గుప్తసొత్తుగా మార్చి-ఆర్థిక దుస్థితిని తెస్తుందనే వాదోపవాదములను రేకెత్తించారు.

శ్రీ మొరార్జీ దేశాయి ఓటమి గెలుపులతో నిమిత్తం లేకుండా పోటీకి సిద్ధంకాగానే ఆయన పైనకూడా తక్కువ దుమారం ఏమీ జరుగలేదు. అమెరికా పంజంటునుండి-పట్టువిడుపులు లేని గాంధీ మతస్థుడనేవరకూ సాగి-ఇతడు ప్రధానియిన మరుక్షణమే రామరాజు మొదలు కొంత మంది మహామహులు ఢిల్లీమహాంతిచేయవలసి వుంటుందనే భీతిని రెచ్చగొట్టారు. కాని తమాషా ఏమిటంటే అటు ఇందిరా-ఇటు దేశాయ్ ఇద్దరూ "శాస్త్రిగారి ఒడంబడికనుండి. స్వాతంత్ర్యం తర్వాత గాంధీ-నెహ్రూ-శాస్త్రి గారలు అనుసరించిన అన్ని విధానాలను తూ. చ. తప్పకుండా అనుసరిస్తాము" అని ప్రకటించినా - ఇద్దరి మనస్సులనూ భేదించి అసలు విషయం తెలుసుకున్నట్లు "అబ్బే! ఈ ప్రకటనల కేమి లెండి! ప్రకటనలకు, పనికి శూన్యాకాశాలకున్నంత వ్యత్యాసం వుండనే వుంటుంది" అని చప్పరించేశారు విషయజ్ఞులు. ఈవాగ్వాదములు చాలవేమో అన్నట్లు ఒకరోజు మరో తీవ్రమైన ప్రచారం జరిగింది. రష్యా ప్రధాని శ్రీ కొసిగిన్ కాంగ్రెసు అధ్యక్షునితో ఒకబాటి పుదయం-ఒక గంట సంభాషించారు. ఇద్దరికీ ఇంగ్లీషు అంతగా రాదు. తమిళం-రష్యన్ భాషలు తెలిసిన దుబాసీ సహాయంతో సంభాషణ సాగిందట ఇందిరాను ప్రధానిగా చేయకుంటే రష్యా సహకారం విషయం చిక్కులలో పడుతుంది అని అన్నారని" చూశారా! మేము చెప్పలేదా-ఇదంతా రష్యావర్గమని. లేకుంటే మన ప్రధాని ఎన్నికలలో రష్యన్లు తొక్కుచేసుకోవడం ఏమిటి?" అనే ప్రచారం దేశాయి అభిమానులు ఊదరపెట్టారు. కాని ఆమే సాయంత్రమె అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హంఫ్రీ రామరాజును కలిశాడు. ఆయన కూడా ఇందిర ఎన్నిక అమెరికా సహకారమునకు పెద్ద దోహదము ఇస్తుందని చెప్పినాడనే వార్త సాయంత్రం దట్టంగా కమ్ముకున్న మంచుతెరను విచ్చుకుని ప్రచారంలోకి వచ్చింది. ఇందిరా అభిమానులు-"చూడండి! మన అలీన విధానం ఎంత విశిష్టమైనదో ఒందిర ఎన్నిక ఒక్కటే అమెరికా-రష్యాల ఇద్దరి సహకారమును పొందగలదు"అనే వాదం లేవనెత్తారు. కాని వాస్తవం మరునాడు ఉదయం విన్నాము. ఈ ఎన్నిక ప్రస్తావనే వార్తద్వారా చెయ్యి లేదు.

పదవతేదిరాత్రి శ్రీ శాస్త్రి మరణించిన విషయం ఢిల్లీకి ఆ మర్నాటి వేకువనే ప్రాపోయింది ఆయన మరణ. ఢిల్లీని ఎంత విషాదంలో ముంచెత్తిందో-తర్వాత ఎవరు? అనేది ఈ విషాదమును మించిన ప్రశ్నగా ప్రతి వాడిని వెంటాడినట్ల యింది. 11వ తేదీ నుండే ఎవరికి వారు తమ ఇష్టములను ప్రోగుచేసుకునిగుసగుసలు ప్రారంభించారు. ఒక ఢిల్లీ పత్రిక "శాస్త్రి మరణం సహితం కాంగ్రెసు నాయకులలో అధికార పెనుగులాటమ వాయిదా వేయించలేకపోయింది." అని విమర్శించడం అర్థంలేని వివయం. ఎవరో ఒకరు దేశపరిపాలనా బాధ్యతను చేపట్టక తప్పదు కదా! అధిక సంఖ్యాకబలంవున్న కాంగ్రెసు ఒక్కటే ఆ పనిచెయ్యగలదు. ప్రజాస్వామ్య పార్టీ కనుక ఈ విషయం రాద్ధాంతంగా కనిపిస్తే ఆశ్చర్యమేమిటో అర్థంకాదు. గతంలో "కాన్వెంసీ"అంటే లోపాయికారిగా ప్రతి వ్యక్తి అభిప్రాయం తీసుకుని ఏకగ్రీవ అభిప్రాయమే మిటో ప్రకటించి పోటీని నివారించడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని అరచిన పెద్దలే-ఇప్పుడా పద్ధతికూడా అక్కర్లేదని-రహస్య పద్ధతిలో, స్వేచ్ఛగాఎన్నిక చేయడం ప్రజాస్వామ్య పద్ధతిగా అనుసరించిన ఇందులో కూడా ప్రజాస్వామ్య మోతాదుతక్కువగావుంది అని విమర్శించడంవిచిత్రంగాధ్వనించిందిఈసందర్భంలో కమ్యూనిస్టు నాయకుడైన డాంగే దృష్టిలో ప్రజాస్వామ్యం అంటే ఏమిటో వెల్లడైనందుకు చాలా మంది సంతోషించారు. తన విషయం కాదు. ఆయన్ను పట్టించుకున్న వారూలేరు. అయినా పిలువని పేరంటం అన్నట్లు" దేశాయికి ఓట్లువేసిన వారెవరో-వారి పేర్లుకూడా ప్రకటించాలి" అనడం చూస్తే, వీరి అభీష్టమునకు వ్యతిరేకంగా ఓటిచ్చే స్వేచ్ఛా వాదులకు, వీరి రాజ్యములో ఏమి జరుగుతుందోకూడా చెప్పకనే చెప్పబడింది.

ప్రప్రథమంగా భారత ప్రధాని పదవికి కాంగ్రెసు పార్టీలో పోటీ జరిగింది. ఇక పోటీలేకుండా ఇట్టి పదవి విషయమై పరిష్కంచడం దుస్తరమనికూడా వెల్లడయింది. కాని ఇందిర-దేశాయ్‌ల మధ్య సిద్ధాంత - విధానముల వైరుధ్యాలు వున్నవో, లేవో దేవుడికే తెలియాలి కాని. ఈ ఎన్నికలో వ్యక్తులూ, వారి బృందములు ఓటుచేసిన తీరును పరిశీలిస్తే మాత్రం సిద్ధాంత వైరుధ్యాలు కేవలం ఉబుసుపోక చెప్పుకునే కబుర్లేమోనని పిస్తాయి. "విల్ ఆఫ్ హిస్టరీ" అనే గ్రంథంలో డాక్టర్ లోహియా సిద్ధాంతాలూ-పార్టీలు-విశ్వాసములు ఇవి పని సమాజంలో పాతుకుపోయిన కులమత, ముఖ్యా వ్యక్తి స్వాతంత్ర్యమును జయించలేవు అన్న మాటలు ఈ ఎన్నికలలో కొంత రుజువైనట్లున్నాయి.

కేంద్ర కాంగ్రెసులో వెనుకా తర్వాత కొన్ని వర్గాలు ఏర్పడ్డాయి సిండికేట్ అనే వ్యవహారనామధేయం అందరూ ఎరిగినదే. గతంలో దీని నాయకుడు వాడారు అని దీని ప్రముఖులు శ్రీయుతులు సంజీవరెడ్డి, అతుల్య ఘోష్ పాటిల్ అనేవారు. కామరాజు క్రమేపీ దానిలోనుండి తప్పుకున్నాడనేది ఇందిర ఎన్నిక ఖాటి చెప్పింది. 12 13 తేదీలలో శ్రీ సంజీవరెడ్డిగారి ఇంట్లో సిండికేట్ సమావేశాలు జరిగినాయి. విటికి కామరాజు హాజరు కాలేదు. ఈ సమావేశంలో పై ముగ్గురు ప్రముఖులూ వున్నారు. దేశాయిని వీరు ఇష్టపడలేదు ఇందిరను అసలే ఒప్పుకోరు. కావున సమి చెయ్యటమా అని మధన పడ్డారట. అప్పటికే నందా. శ్రీ చవాన్ పేర్లు ప్రచారంలో వున్నాయి. చవాన్‌ను పాటిల్ అంగీకరించలేదు సరిగదా-అతడయితే తన పోటీ తప్పదన్నాడట! పోనీ నందానే బలపరిస్తేపోతుందని జనరల్, ఎన్నికల తర్వాత తమ ఇష్టమిని నిలబెట్టుకోవచ్చునని సంజీవరెడ్డిగారన్నారట. నందా అయితే నేనే పోటీచేస్తానని అతుల్యఘోష్ బల్లగుద్దటంతో సిండికెట్ లో ఏకాభిప్రాయం కుదరలేదని ఇదంతా ఎందుకు సంజీవరెడ్డినే నిలబడమని ఘోష్ చెప్పాడన్న వార్త పత్రికలకే ఎక్కింది.

ఇదిఇల్లా జరుగుతున్నప్పుడే ఇందిర ఇంటిలో మరో బృందము సమావేశం తర్వాత సమావేశాలు జరిపింది. ఈ సమావేశాలకుఇందిర, సి.సుబ్రహ్మణ్యం, సంజీవయ్య, దినేష్ సింగ్, రఘు రామయ్య, పట్టాభిరామన్, చావన్ తదితరులు హాజరయినారని. ఇందిర నిలబడాలని నిర్ణయించినారని వెల్లడయింది. ఈ బృందం కామరాజును కలసి తమ అభిప్రాయం చెప్పగానే ఆయన అభినందించారని అన్నారు. శ్రీ శాస్త్రి నిర్యాణం విని మద్రాసులో విమానం ఎక్కిన కామరాజు ఢిల్లీ చేరిన రెండున్నర గంటలలో ఇందిర ప్రధాని కావాలని నిర్ణయానికివచ్చి- ఆ అభిప్రాయం వెగ్గించుకొనను జాగ్రత్తగా పనిచేసినాడంటారు. ఈ అభిప్రాయానికి రెండు కారణాలు ఆయన చెప్పాడట ఎట్టిపరిస్థితులలోనూ మొరార్జీ ప్రధాని కారాదు. (వీరివైరుధ్యములుచాలాతీవ్రమైన వ్యక్తిగత ద్వేషాల స్థాయి కూడా మారిన, వంటారు) ఇదీ జరగాలంటే ఇందిర ఒక్కటే దేశాయిని ఓడించగలదు. ఇంకొకవైపు నా కష్టమని వాడారుకు తెలుసు. రెండవది భారతదేశంలో మూడింట రెండు వంతులు హిందీ ప్రాంతము. ఈ ప్రాంతములోనే జనసంఘ స్వతంత్రపార్టీలు బలంగావున్నాయనేదే కాకుండా, పైవాపాకిస్తాన్ల ప్రమాదం ఈ ప్రాంతంపై నేనని-కావున ప్రధాన మంత్రి ఎప్పుడైనా హిందీ ప్రాంతంనుండే వుండాలని, లేని యెడల హిందీ ప్రాంతం కాంగ్రెసుకు దక్కదని, కాంగ్రెసే పోతే ఇక మన పునికే వుండదనే అభిప్రాయానికి వచ్చిన

(మిగతా 6వ పేజీలో)

అరణ్యంలో మాధవి

(4వ పేజీ తరువాయి)

గడువుతూ ఉండేవాణ్ణి. ఒక్కసారిగా ఈ సంపాదనా జంజాటం అనాలోచితగా పడటమూ ఈ పద్నాలుగేళ్లలోనే మాధవితో పరిచయం (ప్రేమగా మారటమూ ఇంతలో మాధవి (పరిక్షల్లో ఫ్యాసు అయినా కూడా నాకోసం నన్నోప దాయకంగా అనిపించలేదు. కానీ మాధవిని నా దాన్నిగా చేసుకోవాలనే బలమైన ఆశలు నన్ను వదిలేయి

ఆఖరికి ఎంతో ఆలోచించి ఆలోచించి చివరికొక నిర్ణయానికివచ్చాను, ఇక ఏమైనాసరే ఈ విషయాన్ని బాబాయికి తెలియజేయదల్చి అన్నిసంగతులు వివరంగా స్పష్టంగా బాబాయికి పుత్తరం వ్రాసాను. మా బాబాయి అంతడబ్బు ఆ విధంగా సంపాదించటానికి ఎల్లాంటి ఉపాయాల్ని యోచించాడో నని నేనూ చాలాసార్లు ఆలోచించాను కానీ- ఆయనికి కల్గిన అవకాశాలు అవ్వి అందరికీ